నవభూమి
www.navabhoomidaily.com
5 | హైదరాబాద్
శనివారం
06 । సెప్టెంబర్ । 2025

# జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**మిర్యాలగూడ సెప్టెంబర్ 5 నవభూమి:-** గురువులను పూజించడం అంటే సమాజాన్ని గౌరవించడమే అని ఉపాధ్యాయులు సామాజిక నిర్మాతలని, సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడనే కాకుండా దేశానికి రాష్ట్రపతి అయి ఉపాధ్యాయులకు మార్గదర్శకుడుగా నిలిచాడని జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మునీర్ మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యులు మిత్రుల సహకారంతో ప్రతి సంవత్సరం కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్, నాగార్జున విద్యా సంస్థల అధినేత అనుముల మధుసూదన్రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లి తండ్రి తర్వాత గురువే మార్గదర్శకుడని ప్రతి వ్యక్తి ఉన్నత చదువులు చదివి గొప్ప పదవులు పొందినప్పుడు ముందుగా సంతోషించేది ఉపాధ్యాయుడే నని ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డాక్టర్ మునీర్ గొప్ప సామాజికవేత్తని కొనియాడారు. వందమంది ఉపాధ్యాయులను శాలువా మెమొంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యా అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్, ట్రాస్మా ఫేస్ ఒన్ టౌన్ ప్రెసిడెంటు శ్రీపతి శ్రీనివాస్, రాష్ట్ర కబడ్డీ డిస్ప్లేన్ చైర్మన్ రత్నం, చింతా మధు వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా జనయేత్రి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు షేక్ ఎండి అహ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరాజు యాదగిరి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల కళాశాలల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయులు జ్ఞాన ప్రదాతలు

### ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 5:-**ఉపాధ్యాయులు విద్యార్థుల గొప్ప భవిష్యత్తుకు సోపానాలవంటి వారని, జ్ఞాన ప్రదాతలని కెయన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు భీమార్జునరెడ్డి అన్నారు. మాజీ రాష్ట్రపతి, గొప్ప విద్యావేత్త డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శుక్రవారం ఐక్యుఎసి, ఎన్ఎస్ఎస్, తెలుగు శాఖల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, గురువులు జీవితాన్ని సార్ధకంగా మార్చే జ్ఞానం అందిస్తారన్నారు. గురువు స్థానం అత్యంత ఉన్నతమైనదన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థి జీవితానికి మార్గదర్శకులని, మంచి ఆచరణ, ఆలోచనల మార్గాన్ని చూపి, విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చి దిద్దడంలో వారి పాత్ర కొనియాడదగినదన్నారు. విద్యార్థులు భవిష్యత్ జాతి నిర్మాతలు బాధ్యతాయుతంగా ప్రవర్తి%శీ%చి దేశ పురోభివృద్ధికి తోడ్పడాలన్నారు. గురువులను గౌరవించడం మన సంప్రదాయం ప్రతి విద్యార్థి గురువులను గౌరవించాలని, విద్యార్థుల భవిష్యత్తుని నిర్మించే కర్మయోగులని తెలిపారు. రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. సీనియర్ అధ్యాపకులు నాక్ సమన్వయకర్త నాగరాజు, అధ్యాపకులు శివకృష్ణ, రవిందర్, ఎన్సిసి సిటిఓ. నరేష్ కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి హెూమం



**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 5:**పురపాలక కేంద్రంలోని యువజన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం గణపతి హెూమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కర్నాటిరవీందర్, మాజీ కౌన్సిలర్ గుండు మధు, యువజన జిఎస్సి నాయకులు భోగ కిరణ్, గుండుసూర్యానారాయణ, బోగమధు, గంజి రాజు, సబ్బాని అశోక్, వలందాస్ అమరేందర్, మహేందర్, శ్రీశ్రీ, వివేక్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ, తరుణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువులకు సన్మానం: ఉచిత అల్పాహార వితరణ







**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 5:-** మిర్యాలగూడ అన్ని లయన్స్ క్లబ్లు ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తూ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పటల్ వచ్చే రోగుల సహాయకులకు అల్పాహార వితరణ శుక్రవారం 42వ రోజున లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ, తరుణ క్లబ్ల ఆధ్వర్యంలో లయన్ వెంకటేశం సతీమణి లయన్ కె.రమాదేవి పుట్టినరోజు సందర్భంగా ఉచిత అల్పాహార వితరణ, పండ్లను అందజేశారు. లయన్స్ క్లబ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బిఎం.నాయుడు, తరుణ ప్రెసిడెంట్ కె.వెంకటేశం, దివ్యంగ క్లబ్ ప్రెసిడెంట్ డి.శంకర్ రెడ్డి, డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ పి.స్వప్న, భాస్కర క్లబ్ భాగ్యలక్ష్మి మురహరి దంపతులు, జెడ్సిలు వై. లింగయ్య, సైదులు, డాక్టర్ జె.రాజు, డైమండ్ శ్రీనివాస్, కెఎల్ఎన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, సైదిరెడ్డి, సింగు రాంబాబు, లక్ష్మీనారాయణ, లయన్స్ మిత్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతికి ఉపాధ్యాయులే కారణం

**రామకృష్ణాపూర్-నవభూమి:** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పరిష్కరించుకుని శుక్రవారం పట్టణంలో న్యూ యూత్ గణేష్ మండలి వద్ద ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ నాయకులు మహంకాళి శ్రీనివాస్ హాజరయ్యారు. జ్యోతి నగర్ కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కారుకూరి రజితను శాలువాతో ఘనంగా సన్మానించి, సరస్వతి దేవి జ్ఞాపకిను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల ఉన్నతికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధ్యాయులే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ గణేష్ మండలి సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



### పేద,మధ్యతరగతి ప్రజల ఆర్థిక పురోగతి

# బిజెపి ప్రభుత్వ ధ్యేయం





**భూదాన్ పోచంపల్లి నవభూమి సెప్టెంబర్ 5:**మండలంలోని జూలూరు గ్రామంలో జివిస్టి స్లాబ్లను మార్చడానికి పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మోడీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్లా మార్చడం ద్వారా భారతదేశంలోని పేద, మధ్య తరగతి ప్రజలకు దసరా పండుగ కానుకగా మోడీ అందించే విధంగా ఉందని ఆయన అన్నారు. ఈరోజు మార్చిన జీఎస్టీ విధానం విద్యారంగం పూర్తిగా జీరో పర్సెంట్ జిఎస్టి ద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ ఉంటుందని ఆయన అన్నారు. వ్యవసాయం రైతులకు భారం కాకుండా వ్యవసాయ పరికరాలు పనీముట్లపై 28% ఉన్న జీఎస్టీని 18%చేయడం హర్షణీయమని ఆయన అన్నారు. వారికి 80% సబ్సిడీతో ఇప్పటికే వ్యవసాయ పరికరాలు అందించడం కేవలం బిజెపి ప్రభుత్వానికి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. నేడు దేశవ్యాప్తంగా మధ్యతరగతి పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని జిఎస్టి స్లాబ్లను మార్చి వారికి ప్రభుత్వం చేసిన కృషి మరువలేనని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పాలిత ప్రభుత్వాలు ఓర్చుకోలేక విమర్శలు చేయడం సరైనది కాదని ఆయన అన్నారు. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఎంతవరకు సబబుఆయన ప్రశ్నించారు. జీఎస్టీ విధానంతో 750 కోట్లు నష్టం వాటిల్లుతుందన్న ఆయన వ్యాఖ్యలు పేద, మధ్యతరగతి ప్రేమ లేకుండా కేవలం తన పాలన కోసమే మాట్లాడుతున్నట్టు ఉందని ఆయన విమర్శించారు.ప్రజల రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి అనుసరిస్తున్న ప్రజా ప్రయోజనాలను ఓర్చుకోలేక జిఎస్టి విధానాన్ని తప్పు కొట్టడం సరైన చర్య కాదని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు భారతదేశ అభివృద్ధి తోపాటు పేద ప్రజల ఆర్థిక పురోగతి లక్ష్యంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. అంతరం మోడీ మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గూడూరు నరోత్తం రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కాడి బసవయ్య, జిల్లా నాయకులు చిక్క కృష్ణ,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి, ఓబిసి మోర్చా నాయకులు గోదాసు లింగస్వామి, చేనేత జిల్లా కన్వీనర్ గంజి బసవలింగం. ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు వెంకటేష్. పట్టణ కార్యదర్శి గోల్కొండ ప్రభాకర్. సీనియర్ నాయకులు నోముల గణేష్. కేసారం కృష్ణారెడ్డి. బీజేవైఎం అధ్యక్షులు మేకల చంద్రవాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### సుబేదారి యూనివర్సిటీ మహిళా కళాశాలలో

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం





**వరంగల్ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** యూనివర్సిటీ మహిళా కళాశాల సుబేదారిలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవంను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య ప్రేరణాత్మక ప్రసంగాన్ని చేశారు. ఆమె మాట్లాడుతూ గురువుల దినోత్సవం ప్రఖ్యాత ఉపాధ్యాయుడు, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మారకార్థం జరుపుకుంటామని గుర్తుచేశారు. నిజమైన గురువు పుస్తకంలోని పాఠాలు మాత్రమే చెప్పడు, ఆయన మేధస్సును మేల్కొలుపుతాడు, మనస్సాక్షిని పదును పెడతాడు, న్యాయమైన సమాజాన్ని నిలబెట్టే విలువలను పెంపొందిస్తాడని ఆమె పేర్కొన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే వారసత్వాన్ని కూడా స్మరించారు. అణచివేతలకు, ప్రతిఘటనలకు లొంగకుండా, అమ్మాయిలకు మరియు అణగారిన వర్గాలకు విద్యా అవకాశాలను తెరవడానికి ఆమె చేసిన పోరాటం గురించి గుర్తుచేశారు. ఆమె ధైర్యం మనకు తరగతి గది కేవలం బోధన స్థలం మాత్రమే కాకుండా విముక్తి స్థలమని గుర్తుచేస్తుంది. ప్రతి గురువు ఒక సంస్కర్తగా, ప్రతి విద్యార్థి ఆ సంస్కరణను జ్ఞానం, చర్యల ద్వారా ముందుకు తీసుకెళ్తారని అన్నారు. గురువులు, విద్యార్థుల పరస్పర బాధ్యతల గురించి కూడా ఆమె ప్రస్తావించారు. విద్య అనేది ఒకవైపు బోధన కాదు, ఇది సంభాషణ అని పేర్కొన్నారు. గురువులు జిజ్ఞాస, విలువల విత్తనాలను నాటుతారు. కానీ అవి జ్ఞానం, జ్ఞానప్రకాశాలుగా పెరిగేందుకు విద్యార్థుల కృషి, క్రమశిక్షణ, గౌరవం అవసరం. గురువులు, విద్యార్థులు కలిసి దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతారని ఆమె అన్నారు.కృతజ్ఞత సూచకంగా కళాశాల విద్యార్థులు తమ గురువులను సన్మానించారు. ఈ వేడుక అభిమానంతో, ఆనందంతో, ఐక్యతతో నిండిన వాతావరణాన్ని సృష్టించింది. గురువు – శిష్య బంధం యొక్క నిత్యత్వాన్ని అద్దం పట్టింది కార్యక్రమం. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే. కవిత, కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంకితభావంతో ఉపాధ్యాయులకు గుర్తింపు





**సిరిసిల్ల సెప్టెంబర్ 5 నవభూమి బ్యూరో:** అంకితభావంతో విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అతిథులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. విద్యారంగ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తుందని తెలిపారు. ఇందులో భాగంగా 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేసిందని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిందని, బదిలీలకు అవకాశం కల్పించిందని వివరించారు ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో అన్ని వర్గాల విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని వెల్లడించారు. అలాగే ఏ టి సి సెంటర్లు మంజూరు చేసిందని దీంతో విద్యార్థులు యువతకు వివిధ రంగాల్లో నైపుణ్యత అది పుచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. మారుతున్న కాలానికి అణుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక, నైపుణ్యతను అందిపుచ్చుకోవాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేస్తారని వివరించారు. రాష్ట్రంలో జిల్లాను విద్యారంగంలో ఉన్న స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఉత్తమ అవార్డులు పొందిన టీచర్లను స్ఫూర్తిగా తీసుకొని మిగతా ఉపాధ్యాయులు కూడా విశేష కృషి చేసి అవార్డులు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ, రాష్ట్రస్థాయి అవార్డులకు ఎంపిక అవ్వాలి జిల్లాలోని టీచర్లు జాతీయ, రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక అవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా టీచర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఆయన సేవాగుణం, అంకితభావం, విలువలు, నైపుణ్యతను ఉపాధ్యాయులు అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. రాధాకృష్ణన్ తనకు వచ్చే జీతంలో 75 శాతం పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలకు అందించే వారిని గుర్తు చేశారు. లిహెల్ప్ ఏజ్ ఇండియాలి సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగించారని, బ్రిటిష్ ఇండియా లో నైట్ హుడ్ అవార్డు స్వీకరించారని గుర్తు చేశారు. భారతీయ సాంప్రదాయాలు, సంస్కృతి, విద్యావిధానం గొప్పదని తన రచనల్లో వివరించారని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ భారత ఉపరాష్ట్రపతిగా సేవలందించారని గుర్తు చేశారు. ఆయన సేవా గుణం, ఉపాధ్యాయ వృత్తిలో అందించిన విలువైన సేవలు ఆయనను ఇప్పటికీ నిలిచిపోయేలా చేశాయని పేర్కొన్నారు. తనది మద్రాస్ రాష్ట్రమైన కూడా కలకత్తా ఇతర ప్రాంతాల్లో సేవలందించారని తెలిపారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని గుర్తు చేశారు. ఎక్కడ ఉన్నా కూడా పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా కృషి చేయాలని, విద్యార్థులకు సులభమైన రీతిలో పాఠాలు బోధించాలని తెలిపారు. విలువలు, క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పదో తరగతి ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రస్థాయిలో ఐదో స్థానంలో నిలిచిందని, జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఉపాధ్యాయులందరూ అంకితభావంతో సేవలందిం చాలని సూచించారు. ప్రభుత్వ విద్యా సంస్థలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా బోధించాలని, విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు వీరే..చకినాల శ్రీనివాస్, గుర్రం కృష్ణారెడ్డి, కైరి పద్మ, సీహెచ్ సత్తయ్య, గోలి రాధాకిషన్, అరుకాల బాల్ రెడ్డి, బోగారపు నవీన్, కట్ట రవీందర్, గోవులకొండ శ్రీనివాస్, ఎన్ దేవేందర్, నరహరి నాగమణి, జంగిటి రాజు, పీచు సుభాష్ రెడ్డి, గుండమనేని మహేందర్ రావు, దిడిగం స్రవంతి, బద్దం రవీందర్ ఓరుగంటి పద్మకళకు అవార్డులు అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్లు స్వరూపారెడ్డి, రాజు, డీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి

## ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజు సందర్భంగా మసీదు ప్రాంగణంలో పండ్లు, పాయసం పంపిణీ



**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 5, నవభూమి ప్రతినిధి:** ఇస్లాం మత ప్రవక్త హజ్రత్ మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం పుట్టినరోజు (మీలాద్ ఉన్ నబీ) ఉత్సవాలు మహబూబాబాద్ పట్టణంలో ఆధ్యాత్మికంగా, సామాజిక సౌభ్రాతృత్వంతో, శాంతియుత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మార్వో ఆఫీసు ఎదురుగా ఉన్న మసీదు లో శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ అనంతరం విశేష ప్రార్థనలు, మానవ సమానత్వం, ప్రేమ, దయ తదితర సందేశాలతో మసీదు పరిసరాలు పుణ్యప్రధంగా మారాయి. జోహార్ నమాజు అనంతరం మసీదు ప్రాంగణంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండ్లు, పాయసం తదితర తీపి పదార్థాలను శ్రద్ధగా పంపిణీ చేశారు. ప్రవక్త ప్రవచనాలు దయ, వినయం, సహనం, విద్య, సమానత్వం వంటి విలువలకు నిలువెత్తు ప్రతీకలని, సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని మౌలానాలు పేర్కొన్నారు. ముస్లిం యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, ఇతర మతస్తులూ ఈ ఉత్సవ వేడుకను గౌరవంగా చూశారు. మసీదు నిర్వాహకులు అన్నీ ఏర్పాట్లను చక్కగా నిర్వహించారు. వారంతా స్వచ్ఛత, నిబంధనల పాటనతో ఆదర్శంగా నిలిచారు. ఈ మీలాద్ ఉన్ నబీ వేడుకలు మత సామరస్యానికి, మానవతా విలువలకు ప్రతీకగా నిలిచాయి. ప్రజలందరికీ ప్రవక్త మహమ్మద్ సందేశం %-% నీ చుట్టూ ఉన్నవారిని ప్రేమించు, నీవు నీ దేవుని ప్రేమిస్తున్నావనే నమ్మకం ఉనికి పరిపూర్ణత అనే వాక్యం ప్రతిధ్వనించినట్టుగా ఈ వేడుకల వాతావరణం ప్రసన్నంగా అనిపించింది.

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు






**వనపర్తి,సెప్టెంబర్ 05 (నవ భూమి ప్రతినిధి):** పెబ్బేరు మిలాద్-ఉన్-నబి (ముహమ్మద్ ప్రవక్త) పుట్టినరోజు సందర్భంగా ముస్లిం మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జామే మస్జిద్ లో అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి ఎమ్మెల్యే తూ డి మేఘారెడ్డి హాజరయ్యారు. ముస్లిం మైనార్టీ యూత్ అధ్యనంలో ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమే మస్జిద్ అధ్యక్షుడు ఎండి అప్సర్, మైనుద్దీన్, షబ్బీర్, మజీద్, షకీల్,ముస్తాక్, అతిఖ్ పాషా,ఆర్టీఓ బాషా, అబ్దుల్ ఖాదర్, భద్రు, అసద్, గౌస్, ఇక్బాల్, సద్దాం, షకీల్, నవల్, హలీం, జాకీర్, జునేత్, తదితరులు పాల్గొన్నారు.

## మిలాద్ -ఉన్ - నబీ వేడుకల్లో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి







**వనపర్తి, సెప్టెంబర్ 05(నవభూమి ప్రతినిధి):** మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే మిలాద్- ఉన్ - నబీ వేడుకలో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. వనపర్తి పట్టణం గాంధీ చౌక్ లో గల మహమ్మదీయ మజీదులో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మిలాద్ - ఉన్ - నబీ ప్రత్యేకతను వివరించారు. మహమ్మద్ ప్రవక్త 1500 జయంతితో గొప్పగా జరుపుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య, వనపర్తి మార్కెట్ డైరెక్టర్ లతీఫ్, ముస్లిం నాయకులు రఫిక్, మన్సూర్, ఇర్ఫాన్, అస్లాం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్‌గా మారిన సిరిసిల్ల కొత్త బస్టాండ్

**సిరిసిల్ల సెప్టెంబర్ 5 నవభూమి బ్యూరో:** భరించలేని దుర్వాసన చుట్టుపక్కల ఇండ్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు పట్టించుకోని మున్సిపల్ అధికారులు బస్ డిపో మేనేజర్ వెంటనే బస్ డిపో ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ సాధన చేసుకొని ఇతర ప్రజా అవసరాలకు ఉపయోగించాలి సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి పత్రికా ప్రకటన తెలియపరుస్తూ సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఖాళీగా ఉన్న స్థలంలో చెత్తాచెదారం సచ్చిన జంతువుల శవాలతో నిండిపోయింది పెద్ద ఎత్తున దుర్వాసన వెదజల్లుతుంది ప్రజలు బస్టాండ్లో నిలబడాలంటే వాసనకు నిలబడలేదు పరిస్థితి తలెత్తినది చెత్తాచెదారం వలన దోమలు ఈగలు పెద్ద ఎత్తున తయారై చుట్టుపక్కల నివసించే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు బస్టాండ్ కాలి స్థలంలో అంత ఘోరంగా చెత్తాచెదారం చేస్తుంటే బస్ డిపో మేనేజర్ ఎందుకు చర్యలు తీసుకుంటుంది ఆయనకు సంబంధం లేదన్నట్టుగా వివరిస్తున్నారు మున్సిపల్ అధికారులు కూడా పట్టించుకునే పరిస్థితి కనపడతలేదు ఒకపక్క ప్రజలు విష జ్వరాలతో బాధపడుతుంటే పట్టణ నడిబొడ్డున ఇంత దారుణంగా ఉంటే ప్రజల ఆరోగ్యాల పరిస్థితి ఎలా బాగుపడుతుంది ఇలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే వెంటనే బస్ డిపో కాలి స్థలాన్ని ప్రభుత్వ స్వాధీనం చేసుకుని ఇతర ప్రజా అవసరాలకు ఉపయోగించాలని ఖాళీగా ఉంటే ఇదే రకంగా మొత్తం డంపింగ్ యార్డ్ గానే కొనసాగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్క దేవదాసు పాల్గొన్నారు

## వయోవృద్ధుల కోసం ఏర్పాటుచేసిన టీఎస్ సిఎంఎంఎస్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి, సెప్టెంబర్ 05(నవభూమి ప్రతినిధి):** తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో తమ పిల్లలు పట్టించుకోకుండా వదిలేస్తే అలాంటి వారికి వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం – 2007 ద్వారా న్యాయం పొందటానికి ఆర్డీఓ వద్ద ట్రిబ్యునల్ కేసులు పెట్టి న్యాయం పొందవచ్చు. ఒకవేళ ఆర్డీఓ దగ్గర న్యాయం దొరకని పక్షంలో లేదా నిర్లక్ష్యానికి గురి అయిన పక్షములో జిల్లా కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకోవచ్చు. ఆర్డీఓ వద్ద ట్రిబ్యునల్ కేసు పెట్టాలన్న, లేదా కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకోవాలనుకున్న కార్యాలయాల చుట్టు తిరగకుండా ప్రభుత్వం టీఎస్ సిఎంఎంఎస్ పోర్టల్ ను తీసుకువచ్చిందనీ ఈ పోర్టల్ ను జిల్లాలోని వయోవృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ దగ్గర ఉన్న ట్రిబ్యునల్ కేసులు, జిల్లా కలెక్టర్ దగ్గర ఉన్న అప్పిలేటు కేసు యొక్క వివరాలు. పెండెన్సీ ఉత్తర్వుల వివరాలను టీఎస్ సిఎంఎంఎస్ పోర్టల్ లో నిక్షిప్తం అయి ఉంటాయన్నారు. వయోవృద్ధులు తమ మెయింటెనెన్స్ కు సంబంధించిన కేసును ఆన్లైన్ పోర్టల్. లేదా మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా వయోవృద్ధులు తమ కేసులకు సంబంధించిన వివరాలను పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు. అందువల్ల జిల్లాలోని వయోవృద్ధులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ




**సిరిసిల్ల సెప్టెంబర్ 5 నవభూమి బ్యూరో:** ముస్లింల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజును పురస్కరించుకొని సిరిసిల్ల మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు సమీ మాట్లాడుతూ... సమస్త మానవాళి శాంతి కోసం మహమ్మద్ ప్రవక్త తన ప్రవచనాలని బోధించాలని అన్నారు. కులమత బేధాలు లేకుండా అందరితో ప్రేమతో ఉండాలని తోచిన సహాయాన్ని తోటి వారికి అందించాలని మహమ్మద్ ప్రవక్త సూచించినట్లు తెలిపారు. అలాగే సిరిసిల్ల పట్టణంలోని ఇస్లాంపూర్ యూత్ ఆధ్వర్యంలో ఖీర్ ఫాతిహా చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో...మాజీ అధ్యక్షుడు ఎండి సలీం, మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి రఫిక్ , రైస్, మునీర్, ఫయాజ్, అంజాద్, షాదాబ్, చాంద్, పర్వేజ్, సలీం, రఫిక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాలతో వినాయకుడి నిమజ్జనం

### భక్తి,శ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించిన అధికారులు, సిబ్బంది

### గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూజలు



**సిరిసిల్ల సెప్టెంబర్ 5 నవభూమి బ్యూరో:** వినాయక నవరతి ఉత్సవాల్లో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది వినాయకుడి భక్తి శ్రద్ధలతో శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. సిరిసిల్ల మానేరు తీరంలో నిమజ్జనం చేశారు.కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాంచందర్, ప్రవీణ్,లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, డీటీసీపీఓ అన్సార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ రమేష్

**సిరిసిల్ల సెప్టెంబర్ 5 నవభూమి బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన తల్లి–కొడుకు ద్విచక్రవాహనంపై కరీంనగర్ వైపు వెళ్తుండగా, వెంకట్రావుపల్లి గ్రామ శివారులో వారి వాహనం అదుపుతప్పి పడిపోవడంతో తలకు గాయాలు అయ్యాయి.ఈ సమయంలో డ్యూటీలో భాగంగా అటు వైపు వెళ్తున్న రిజర్వ్ ఇన్స్పెక్టర్ రమేష్ వారిని గమనించి,తన వాహనాన్ని ఆపి హుటాహుటిన తన వాహనంలో కరీంనగర్ తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ చేరుకోవడంతో వారిని అందులో ఎక్కించి కరీంనగర్ ఆసుపత్రికి తరలించేలా సకాలంలో చర్యలు తీసుకొని మానవత్వం చాటుకున్నరు.



## జీఎస్టీ తగ్గింపుపై పాపన్నపేట బీజేపీ శ్రేణుల సంబరాలు

**పాపన్నపేట:నవభూమి:** నరేంద్ర మోదీ ప్రభుత్వం జీఎస్టీని సులభతరం చేస్తూ, పేద, రైతు, మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకోవడం పట్ల బీజేపీ శ్రేణులు సంబరాలు చేపట్టారు. పాపన్నపేట లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పాపన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. తాజాగా జీఎస్టీ తగ్గింపు నిర్ణయం వల్ల ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి నేరుగా లాభం చేకూరబోతుందని తెలిపారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుందని, పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి అన్నారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పెరిగిన పన్నుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు మోదీ జీఎస్టీ సంస్కరణలు ఊరట కలిగిస్తున్నాయన్నారు. ఇది కేవలం ఆర్థిక ఉపశమనం మాత్రమే కాదు, పేదల అభ్యున్నతి పట్ల మోదీ ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం లాంటిదన్నారు. దసరా%–%బతుకమ్మ పండుగకు ముందే పేదలకు మోదీ గిఫ్ట్ ఇచ్చారని, పండుగలో పేద కుటుంబాలు కూడా సంతోషంగా కొనుగోలు చేయగలిగేలా జీఎస్టీ పన్నుల భారాన్ని తగ్గించడం హర్షణీయమన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల సంక్షేమం కోసం కృషి చేస్తోందని, పేద కుటుంబాల రోజువారీ ఖర్చులు తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇంటి అవసరాలకు నూనె, పేస్టు, సబ్బు, షాంపూ, బేబీ డైపర్లు వంటి అనేక నిత్యావసర వస్తువులన్నింటిని 18 శాతం నుంచి కేవలం 5 శాతం వరకు తగ్గించడం శుభపరిణామమన్నారు. దీంతో రోజువారీ అవసరాలపై ప్రజలకు భారీ ఉపశమనం లభించనుందన్నారు. సెప్టెంబర్ 22 నుంచి నూతన జీఎస్టీ అమల్లోకి రానుందని తెలిపారు. రాబోయే దసరా, దీపావళి పండుగలకు మిఠాయిలు, బట్టలు, వాహనాలు, ఎలక్ట్రానిక్స్ ఇవన్నీ మరింత చౌకగా



లభించనున్నాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ నిజాయితీ గల పాలన వల్లే ఇది సాధ్యమైందని, మహిళలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు అందరికీ లాభం జరగనుందని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్యరంగానికి భారీ ఊరట లభించనుందని, హెల్త్ సెక్టార్ అవసరమయ్యే మందులు, పాలసీలు చాలా చౌకగా లభించనున్నాయని తెలిపారు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీని 18 శాతం నుంచి నిల్‌కి తీసుకువచ్చారని, ఇది గొప్ప పరిణామమన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలిచేది మోదీ ప్రభుత్వమేనని, కేంద్రం తీసుకున్న చారిత్రక నిర్ణయాలు రైతుల ఆదాయం రెట్టింపు అయ్యేలా అనేక సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరేలా ఉన్నాయన్నారు. వ్యవసాయ యంత్రాలు, కోత, విత్తనాల పరికరాలపై జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతం కి తగ్గించారని, రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అలాగే పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలన్న మోదీ ప్రభుత్వ సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. మ్యాప్స్, పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్సిల్స్, ఎరేసర్లు వంటి విద్యార్థులకు అవసరమయ్యే వస్తువులు అన్నింటిపై జీఎస్టీ మినహాయింపు లభించిందని తెలిపారు. విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేశారన్నారు. మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా మారాయని, సామాన్యుడి కలల వాహనాలు ఇక తక్కువ ధరలకు లభించనున్నాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లు, త్రిచక్ర వాహనాలు, బైకులు, సరుకు వాహనాలపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ వస్తువులు, పరికరాలు మరింత చౌకగా లభించనున్నాయని పేర్కొన్నారు. ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం జీఎస్టీ లో పెనుమార్పులు చేపట్టిందన్నారు. ప్రాసెస్ రిఫార్మ్స్%–%ఎంఎస్ఎంఈకి పెద్ద వరంలా నిలుస్తాయని, ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ మూడు రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు ఉండడం వల్ల చిన్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈకి భారీ ప్రయోజనం కలుగుతుందని అన్నారు. మోదీ పాలనలో ధరల భారం నుంచి ఉపశమనం లభించి దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలిపారు. నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం భారీగా తగ్గిందని, వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు ప్రధాని మోదీకి బీజేపీ జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో భారమైన పన్నులతో ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. తెలంగాణలోనూ, ఇతర కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోనూ ప్రజల పై విపరీతంగా పన్నులు వేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంపు, ఇంధన ధరలు పెంపు, మద్యం ధరలు పెంపు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు, బస్సు ఛార్జీలు పెంపుఇలా అన్నీ సామాన్యుడి జీవితాన్ని మరింత కష్టతరం చేస్తున్నాయని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని, పెట్టుబడులు రావడం లేదని, పరిశ్రమలు కుదేలవుతున్నాయని, రైతులు%–%ఉద్యోగులు నిరాశ చెందుతున్నారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి, జిల్లా సీనియర్ నాయకులు బికొండ రాములు, మండల ప్రధాన కార్యదర్శి గొల్ల భూషణం, లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు భాగేష్, వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు వడ్ల భాగేష్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు ప్రకాష్ నాయక్, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

### 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో

## జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంపు

**వీపనగండ్ల సెప్టెంబర్ 6 నవభూమి:** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘం (ఐజేయు) యూనియన్ కొల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోగ్లం.వెంకటస్వామి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, సమాజం కోసం అనునిత్యం పాటు పడుతున్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం యశోద ఆసుపత్రి వారి సంపూర్ణ సహకారంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( ఐజేయు ) ఆధ్వర్యంలో ఈనెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును జర్నలిస్టు కుటుంబాలందరూ యూనియన్లకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోల్గం.వెంకటస్వామి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలకు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఉరుకుల పరుగుల నిత్య జీవితంలో వారి ఆరోగ్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తించి టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించాలని తలపెట్టినట్లు



తెలిపారు. హైదరాబాద్ యశోద ఆసుపత్రి మలక్ పేట బ్రాంచ్ వారిచే రక్త, మూత్ర పరీక్షలు,గుండె పరీక్షలు,ఈసిజీ,టుడి ఈకో, ఎముకల్లోని కాల్షియం ( బిఎండి) వంటి వాటికి ఉచితంగా టెస్టులు జరిపి గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు,జనరల్ మెడిసిన్,గుండె సంబంధిత వైద్యులు,న్యూరాలజీ,ఎముకల వైద్య నిపుణులతో ఉచిత మందులు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంప్ ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కమిటీ ముఖ్యులు హాజరవుతారని అన్నారు.ఈ మెగా హెల్త్ క్యాంపును యూనియన్లకు అతీతంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని కొల్లాపూర్ కోడెర్,పెంట్ల వెల్లి, పెద్దకొత్తపల్లి, చిన్నంబావి,వీపనగండ్ల, పానుగల్ మండలాలకు చెందిన జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం

**మహబూబాబాద్ టౌన్ సెప్టెంబర్ 5, నవభూమి ప్రతినిధి:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 7 గంటలకు స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో కాళోజీ వాకర్స్



అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదుగురు విశిష్ట ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పొక్కుల సదానందం గారు (స్థానిక బాలికల కళాశాల ప్రిన్సిపల్), బందెల రాజు గారు (జెడ్పీహెచ్ఎస్ కేసముద్రం స్టేషన్ హెడ్మాస్టర్), తాళ్లపల్లి యాకమ్మ గారు (జెడ్పీహెచ్ఎస్ పెనుగొండ ం ప్రముఖ కవయిత్రి), ఐలబోయిన సువర్ణ గారు (ఎంపీపీఎస్ కంబాలపల్లి), రాగం వీరభద్రం గారు (ఫిజికల్ డైరెక్టర్, జెడ్పీహెచ్ఎస్ కురవి) లను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఎస్‌జీటీగా విధులు నిర్వర్తిస్తూ స్కూల్ అసిస్టెంట్ పదవికి పదోన్నతి పొందిన సజ్జనం వెంకటేశ్వర్లు గారినీ ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ సమావేశానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన గౌరవ సలహాదారులు మైస నాగయ్య మాట్లాడుతూ డాక్టర్ రాధాకృష్ణన్ గారు విద్యావేత్తగా మొదలై అంచెలంచెలుగా ఎదిగి భారత రాష్ట్రపతి పదవిని అధిష్ఠించటం ప్రతి భారతీయునికీ గర్వకారణమన్నారు. ఈరోజు సన్మానితులైన ఉపాధ్యాయ మిత్రులందరూ సామాన్య కుటుంబాల నుండి ఎంతో కృషితో పై స్థాయికి చేరుకున్నారని, తాము పనిచేస్తున్న పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు మార్గనిర్దేశకులుగా నిలిచి వారిని జీవితంలో ఎదిగేలా చేయాలని, అప్పుడు మాత్రమే ఉపాధ్యాయ వృత్తి సార్ధకమవుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, ముఖ్య సలహాదారులు మైసా శ్రీనివాసులు, పెద్ది వెంకన్న, పరమాత్మ చారి, కోట సుధాకర్, మధుసూదన రావు, రామకృష్ణారావు, నల్లు దేవేందర్ రెడ్డి, బూర్ల ప్రభాకర్, మెడ వెంకట్, దేవ్ సింగ్, కాసాని రమేష్, నరసింహారావు, శ్రీహరి, రాజన్న, వీరస్వామి, పగడయ్య, రాచకొండ ఉపేందర్, బిక్షం, రవీందర్, వీరేందర్, వెంకటేశ్వర్లు, సోమ రవి, నాగరాజు, డోలి జగదీష్, బద్రు నాయక్, మల్లేష్, రాజు కుంజ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

## తెలంగాణ ఉద్యమ నాయకుడు లింగమల్ల సడవలిరావు ప్రస్థానం

**మహాముత్తారం సెప్టెంబర్05 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన లింగమల్ల సడవలిరావు ఉద్యమ ప్రస్థానం, రాజకీయ జీవితం అందరికీ ఆదర్శం. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సడవలి రావు 2001వ సంవత్సరంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు టిఆర్ఎస్ పార్టీ స్థాపించినప్పటి నుండి 2014 వరకు తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటం చేశాడు. మంథని నియోజక వర్గం మహాముత్తారం మండలంలో తెలంగాణ స్వరాష్ట్రం కోసం పోరాటం చేసిన మొట్ట మొదటి వ్యక్తి లింగమల్ల సడవలిరావు, అందుకే ఈయనను మహాముత్తారం ప్రజలంతా టిఆర్ఎస్ సడవలి అని ముద్దుగా పిలుస్తారు. కులంతోనే బలమని జాతిని జాగృతం చేయడానికి 2003 సంవత్సరంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2006 సంవత్సరంలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ ఆదేశాలతో మహాముత్తారం మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 2020 లో మాల మహానాడు జిల్లా కన్వీనర్ గా ఎన్నికయ్యారు. తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు పెట్టిన ప్రతి భారీ బహిరంగ సభకు అనేక మంది ప్రజలను తరలించి సభను సక్సెస్ చేసినాడు. కరీంనగర్ సింహ గర్జన సభ, వరంగల్ విద్యార్థి పొలికేక, కోరుట్ల విజయభేరి, నల్గొండ, హైదరాబాద్, మెదక్, సిద్దిపేట, జనగాం జిల్లాలలో నిర్వహించిన భారీ బహిరంగ సభలు సైతం విజయవంతం కావడంలో లింగమల సడవల్లి రావు ప్రధాన పాత్ర పోషించాడు. టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకుల ప్రశంసలు పొందాడు. తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర్ పిలుపుతో




ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించి పోలీసుల చేతిలో లాటి దెబ్బలు తిన్నాడు. అరెస్టులయి కేసుల పాలయ్యాడు. 2009వ సంవత్సరంలో కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసినప్పుడు అతనికి మద్దతుగా టిఆర్ఎస్ పార్టీ పిలుపుతో సడువలి రావు కార్యాచరణ ప్రకటించటంతో పోలీసులు ముందస్తుగా అతనిని అరెస్టు చేసి కస్టడీలో ఉంచుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి ప్రతి ఉద్యమంలో జనాలను సమీకరించిన నాయకుడు సడవలి రావు. చివరికి 2014 జూన్02వ తేదిన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత తను కష్టపడ్డ ఫలితాన్ని కళ్ళారా చూసి ఆనంద భాష్పాలతో మహాముత్తారంలో తెలంగాణ స్వాతంత్ర్య జెండా ఎగురవేశాడు. ఆ తర్వాత బీఆర్ఎస్ పార్టీలో మార్పులు చేర్పులు జరగడంతో గుర్తింపు ఇవ్వడం లేదని కొద్ది రోజులు మౌనంగా ఉండి రాజకీయాలకు దూరంగా ఉన్నాడు. వ్యవసాయం పనిచేసుకుంటూ ఫెర్టిలైజర్ షాప్ నడుపుకుంటూ కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. దళిత కుటుంబంలో పుట్టిన లింగమల్ల సడవల్లి రావు దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన సిద్ధాంతాలను ఆశయాలను కొనసాగిస్తూ తనకంటూ ఒక చరిత్రను సృష్టించుకున్నాడు. ప్రస్తుతం ఆయన బిజెపి పార్టీలో మండల నాయకునిగా కొనసాగుతున్నారు.

## రైతుల ముసుగులో బిఆర్ఎస్ పార్టీ దాడులు చేస్తే సహించేది లేదు



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 05 నవభూమి:** ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో రైతుల పేరుతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాడులు చేస్తే సహించేది లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య శుక్రవారం తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మానుక లక్ష్మణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతానని మీడియాలో మాట్లాడడం సహించరాని విషయం అన్నారు దీనిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మన్ ను రైతుగా చూపెట్టి రైతు పైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసు పెట్టారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు తన ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రిని దూషించి ఆ వీడియోను బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్ని గ్రూపులలో షేర్ చేయడం జరిగిందన్నారు అంతేకాకుండా ఆయనపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టకముందే ఆయనను పరామర్శించడం మాజీ మంత్రి కేటీఆర్ తో వీడియో కాల్ మాట్లాడించడం జరిగిందన్నారు లక్ష్మణ్ పైన కేసు నమోదు అయితే దానిని రైతులపై కేసు పెట్టినట్టుగా చిత్రీకరించి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు గతంలో బొప్పాపూర్ యూరియా సెంటర్ దగ్గర లేగల సతీష్ ఇల్లందుల శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ పై దాడికి ప్రయత్నించడం జరిగిందన్నారు ఇక నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు విధానాలు అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని కఠినంగా చట్టపరంగా శిక్షించడం జరుగుతుందన్నారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి నాయకులు చెన్ని బాబు. గంట బుచ్చగౌడ్. కొంగరి కృష్ణారెడ్డి. మెండు శ్రీనివాస్ చెట్టుపెల్లి బాలయ్య బండారి బాల్ రెడ్డి ఎడ్ల రాజకుమార్ రాములు శ్రీనివాస్ గౌడ్ మహేందర్ చల్ల పద్మా రెడ్డి నవాబ్ బిపేట రాజు ఎలియాస్ తదితరులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ పట్టణంలో ధర్మన్న జంక్షన్ వద్ద ప్రమాదకరంగా మారిన కాలువ



**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 5, నవభూమి ప్రతినిధి:** పట్టణంలోని మూడు కోట్లకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న ధర్మన్న జంక్షన్ మలుపు వద్ద గల ఓపెన్ కాలువ ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా మారింది. ఈ మలుపులో గల కాలువపై ఎటువంటి హెచ్చరిక బోర్డు గానీ, రక్షణ కప్పు గానీ లేకపోవడంతో ప్రమాదవశాత్తూ ఎవరికైనా కాలువలో పడిపోయే ప్రమాదం పొంచి ఉన్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వాహనదారులు, పాదచారులు ముఖ్యంగా రాత్రి సమయంలో ఈ మార్గంలో ప్రయాణించేటప్పుడు చూపు తప్పిపోతే నేరుగా కాలువలోకి పడే అవకాశం ఉంది. ఇదే విధంగా వర్షాకాలంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే సమయంలో ప్రమాద తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉండటంతో వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ ఈ కాలువ గురించి అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం హెచ్చరిక బోర్డు పెట్టడమో, రక్షణ కప్పు గానీ ఏర్పాటు చేయలేకపోవడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రాణహాని జరిగించేంతవరకూ స్పందించకపోతే బాధ్యత ఎవరి మీద ఉంటుందని ప్రశ్నిస్తున్నారు.ఈ ప్రాంతంలో ప్రమాద నివారణ చర్యలు తీసుకొని, కాలువను సురక్షితంగా మార్చేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

నవభూమి
www.navabhoomidaily.in
7 హైదరాబాద్
శనివారం
06 సెప్టెంబర్ 2025


# వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు

**సిరిసిల్ల సెప్టెంబర్ 5 నవభూమి బ్యూరో:**సిరిసిల్లలో శనివారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.వినాయక నిమజ్జన స్థలం వద్ద విద్యుత్ దీపాల ఏర్పాటు, ఇతర సౌకర్యాల విషయంలో పక్కా ప్రణాళికతో ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాలు వచ్చే, వెళ్లే దారిలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని, స్టేజ్, కూర్చునేందుకు కుర్చీలు వేయించాలని, క్రేన్స్ సిద్ధంగా ఉంచాలని సూచించారు. కళాకారులతో ప్రదర్శన ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఆయా శాఖల అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.



# గురువులను గౌరవించడం విద్యార్థుల భవిష్యత్తుకు పునాది



**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 05 నవభూమి:** ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురుపూజ దినోత్సవం సందర్భంగా మండల విద్యాధికారి జి కృష్ణ హరి మాట్లాడుతూ గురువులను పూజించడం అంటే విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయడమని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుపూజ దినోత్సవం సందర్భంగా మా టీచర్లను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సన్మానించడం సంతోషంగా ఉందన్నారు ఎల్లప్పుడూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తపనపడే గురువులను ఎన్నిసార్లు పొగిడిన తక్కువేనని అన్నారు ఒక విద్యార్థిని తల్లిదండ్రుల కంటే ఎక్కువగా తీర్చిదిద్ది విద్యాబుద్ధులు నేర్పించడం గొప్ప విషయం అన్నారు ఒక విద్యార్థి గురువు దగ్గర పాఠాలు నేర్చుకున్న తర్వాత తన జీవితకాలం మొత్తం ఆ గురువును ఎన్నడూ మరిచిపోడని అన్నారు విద్యార్థులను గురువులు తమ పిల్లల్లాగా భావించి చదువులు నేర్పించడం జరుగుతుందన్నారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి విద్యాధికారి తో పాటు ఉపాధ్యాయులను సన్మానం చేసి స్వీట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ జిల్లా కార్యదర్శి గిరిధర్ రెడ్డి నాయకులు చెన్ని బాబు మండే శ్రీనివాస్ గుర్రం రాములు చెట్టుపల్లి బాలయ్య ఎడ్ల రాజ్ కుమార్ బండారి బాల్ రెడ్డి పందిర్ల శ్రీను ఇలియాస్ బిపేట రాజు, చందు నవాబ్ చల్ల పద్మా రెడ్డి కృష్ణారెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# 7న సంపూర్ణ చంద్రగ్రహణం



**వనపర్తి, సెప్టెంబర్ 05(నవభూమి ప్రతినిధి):** ఈ నెల 7న భాద్రపద శుద్ధ పూర్ణమ ఆదివారం, పూర్వాభాద్ర నక్షత్రం, కుంభరాశిలో సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుందని, చరిత్రలో ఎప్పుడూ లేనంతగా 3 గంటల పాటు గ్రహణం ఏర్పడబోతుందని దూపదీప నైవేద్య అర్చక సంఘం(డీడీఎన్ఎస్) వనపర్తి జిల్లా అధ్యక్షులు పి.వి. లక్ష్మీకాంత చార్యులు తెలిపారు. రాత్రి 9.55 గంటలకు ప్రారంభమై అర్ధరాత్రి 1 గంట 26 నిమిషాలకు సమాప్తం అవుతుందని చెప్పారు. ఈ గ్రహణం ధనస్సు, కన్య, వృషభ, మేష రాశులకు శుభ ఫలితాలు గోచరిస్తున్నాయని, మకర, తుల, సింహ, మిథున, రాశులకు మధ్య ఫలితాలు, కుంభ, వృశ్చిక, కర్కాటక, మీన రాశులకు అశుభ ఫలితాలు గోచరిస్తున్నాయని తెలిపారు. కావున గ్రహణ అనంతరం శివ పూజ, అభిషేకాలు, దైవ దర్శనాలు ఆచరిస్తే శుభ పరిణామాలు చోటు చేసుకుంటాయని ఆయన చెప్పారు.

# కొల్లాపూర్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన సిపిఎం పార్టీ నాయకులు

## బొల్లారం కొర్లకుంటకు వనపర్తి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని



**వీపనగండ్ల సెప్టెంబర్ 6 నవభూమి:** వీపనగండ్ల మండలం బొల్లారం గ్రామానికి కొల్లాపూర్ డిపో నుంచి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన నాయకులు, ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ,,, కొల్లాపూర్ డిపో నుండి బొల్లారం కొర్లకుంట మీదుగా వనపర్తి జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ ఉమాశంకర్ గౌడ్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోగ్రామ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే ఈ గ్రామాల మీదగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తే ప్రజలకు వనపర్తి జిల్లా కేంద్రానికి కానీ కొల్లాపూర్ పట్టణానికి కానీ బస్సు సౌకర్యాలు లేక ప్రజలు నాన్నకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి ఎ. బాల గౌడ్, వి. కృష్ణయ్య, ఎం వెంకటస్వామి,వి.తిరుపతయ్య, రంగస్వామి, కావలి శ్రీనివాసులు, సుబ్బన్న, మహేష్, బింగి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణనాధుల శోభాయాత్ర

**రామకృష్ణాపూర్-నవభూమి:** పట్టణంలో గణనాధుల నిమజ్జన శోభాయాత్ర పట్టణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.పట్టణంలో కొలువుదీరిన వినాయకులు నవరాత్రులు పూజలందుకొన్న గణనాథులు గంగమ్మ ఒడిలోకి చేరుకున్నారు.ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన గణనాధుల శోభయాత్ర ఉత్సవ కమిటీలో ఒక్కొక్కటిగా నిమజ్జనానికి ఎంతో అట్టహాసంగా స్థానిక ప్రజలు నృత్యాలతో ఊరేగింపుగా వెళ్లారు.అలాగే ఎలాంటి అవాంచితా సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు పూర్తి బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతి వేడుకలు



**వనపర్తి, సెప్టెంబర్ 05(నవభూమి ప్రతినిధి):** శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మహనీయులు స్ఫూర్తి వేదిక ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆనతరం విశ్రాంత ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయులుగా ఉండి విద్యార్థులను భావి భారత పౌరులు తీర్చిదిద్ది సమాజాన్ని ప్రభావితం చేసినటువంటి విశ్రాంతి ఉపాధ్యాయులు విజయకుమార్, రమణయ్య, భద్ర సేనయ్య బాలిరెడ్డి సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ బడి బాధ్యత భవిష్యత్తును పరిచయం చేసిన మహానుభావుడు గురువు బడి అనే భూమిలో విద్య అనే విత్తనం వేసి అక్షర మనం నీరు పోసి అజ్ఞానమనే కలుపు తీసి జ్ఞానం ఫలాన్ని సమాజానికి అందించిన నిరంతరం కృషివలుడు ఉపాధ్యాయుడు.చీమను చూసి క్రమశిక్షణను భూమిని చూసి ఓర్పును చెట్లను చూసి ఎదుగుదలను ఉపాధ్యాయుని చూసి సుగుణాలను నేర్చుకునే వాడే నిజమైన శిష్యుడు.విద్య అంటే రెండు చీవాట్లు నాలుగు బెత్తం దెబ్బలు కాదు అజ్ఞానాన్ని పారద్రోలి విజ్ఞానం ఇచ్చేవాడే గురువు. ఒక వ్యక్తి కాదు గొప్ప శక్తి పాఠశాల అంటే మానవ నిర్మిత కేంద్రం అది ఒక మమతానురాగాలను పూరించే కోవెల హృదయ క్షేత్రం మంచిచెడుల తేడాలను ఒక మనసు ఒక తోటలో మంచి గింజలు నాటితే మంచి మొక్కలు ఎలా ఎదుగుతాయి మంచి విషయాలు చెబితే మంచి విజ్ఞాన గని గా విద్యార్థి ఎదగడానికి అవకాశం ఉంటుంది విద్య అంటే అంతర్గత శక్తులను వెలికి తీయడానికి ఉపయోగపడుతుంది తల్లి తండ్రి తర్వాతి స్థానం గురువుదే గురువు లేకుంటే గుడులు లేవు బడులు లేవు ఈ వ్యవస్థ లేదు ఇంత అజ్ఞానంగా ఉంటుంది విత్తనంలో వృక్షము దాగి ఉన్నట్లు ఉపాధ్యాయుని మదిలో జ్ఞాన వృక్షం దాగి ఉంటుంది కమలములు ఏవిధంగానైతే సూర్యుడి వెలుతురు పడి వికసిస్తాయి ఉపాధ్యాయులు బోధన వాళ్ళ మేధాశక్తిని వికసింపజేస్తుంది. వడ్రంగి కర్ర స్వభావం కుమ్మరి మట్టి స్వభావం కమ్మరికి ఇనుము స్వభావం నేత వారికి నోళ్లు స్వభావం ఉపాధ్యాయుడికి విద్యార్థుల స్వభావం తెలియాలి. విద్యార్థుల స్వభావానికి అనుగుణంగా ఉపాధ్యాయుడు పాఠ్యాంశాలను బోధిస్తాడు.కొలిమిలో కాల్చిన బంగారానికి మెరుగు వస్తుంది. అదే విధంగా విద్యార్థి జ్ఞానాన్ని మెరుగుపరచండి ఉత్తమ విద్యార్థిగా ఎదగడానికి ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తాడు. ఒక డాక్టర్ తప్పు చేసే ఒక రోగి ప్రమాదం ఒక ఇంజనీర్ ప్రతి ఒక కట్టడాన్ని ప్రమాదం ఒక లాయర్ తప్పు చేస్తే ఒక క్లయింట్ ఇబ్బంది ఒక ఉపాధ్యాయుడు తప్పు చేస్తే సమాజానికి ప్రమాదంగా ఉంటుంది. ఉపాధ్యాయుడు నీతిగా నిజాయితీగా ధర్మబద్ధంగా ఉండాలి ఉపాధ్యాయుడు రాయిలాంటి విద్యార్థిని శిల్పంగా మార్చి ప్రాణం పోసే వ్యక్తి విద్యార్థులను పరిసరాలకు అనుగుణంగా వివిధ పరిస్థితులకు అలవాటు ఏ విధంగా తయారు చేస్తాడు ఉపాధ్యాయుడు కూడా నిరంతర విద్యార్థి తాను బతికున్నంతకాలం విద్య నేర్చుకునే ఉంటాడు విద్యార్థులు చెబుతూనే ఉంటాడు ఆచార్య దేవోభవ అని గురువులు ఒక ఉన్నతమైన స్థానంలో ఉన్నారు పూర్వకాలంలో గురువులను దైవంగా భావించారు శ్రీకృష్ణుడు గౌతమబుద్ధుడు జీసస్ మహమ్మద్ ప్రవక్త రామకృష్ణ పరమహంస,గురు విద్యార్థులతో స్నేహితుడిగా సంరక్షకుడిగా మార్గదర్శకుడిగా సేవకుడిగా విమర్శకుడిగా సలహాదారుడిగా ఉండి విద్యార్థిని ప్రతినిత్యం పర్యవేక్షణ చేస్తూ సన్మార్గంలో నడిపిస్తే భావిభారత పౌరులుగా తయారుచేయడానికి గురువు ఒక నిలుస్తాడు. అన్ని చోట్ల తాను ఉండలేక అమ్మని సృష్టించాడు. బ్రహ్మ అమ్మ కూడా కొన్ని విషయాలను నేర్పలేకపోతున్న గురువును సృష్టించాడట అందుకే ఒక ఉపాధ్యాయుడు వేయిమంది పూజారులు తో సమానం అంటారని తెలిపారు.విద్యా వ్యవస్థ అంటే ఉత్తమమైన గురువు ఉత్తమమైన విద్యార్థి ఇద్దరూ అవసరమే కావున అన్ని రకాల వసతులు ప్రభుత్వ పాఠశాల కల్పించాలి అన్ని రకాల నియామకాలు చేపట్టాలి ప్రమోషన్ ఇచ్చి విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని కోరారు.ఈ కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి, కవి శ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, ప్రజా గాయకులు,విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు శెట్టి,బాలేమియా, చింతకుంట కురుమయ్య పిఎస్ హెచ్ఎం ల జిల్లా అధ్యక్షుడు రంగస్వామి యూటీఎఫ్ జిల్లా నాయకుడు వెంకటేష్,తిమ్మప్ప, రాంబాబు, నరసింహ, ఎర్రం భాస్కర్,ధర్మా టీచర్స్, యూనియన్ జిల్లా నాయకుడు వెంకటస్వామి, కురుమూర్తి, ఆది వెంకటేష్, డిటిఎఫ్ నాయకులు కేశవులు, నరసింహ,తాపస్, జిల్లా నాయకుడు జయకుమార్, రెడ్డి సేవా సంఘం నాయకుడు రఘునాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే









**వనపర్తి, సెప్టెంబర్ 05(నవభూమి ప్రతినిధి):** గురువారం మధ్య రాత్రి 1 గంట సమయంలో పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం పాత గురుదత్త దాబా సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వనపర్తి మండల పరిధిలోని నాచహల్లి గ్రామానికి చెందిన శివశంకర్ తండ్రి గోవింద్, సాయి తండ్రి శ్రీనివాసులు అక్కడికక్కడే మృతిచెందగా ఎనిమిది మందికి గాయాలయ్యాయి. శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా ఆస్పత్రిలో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు.ప్రమాదానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.వినాయక నిమజ్జన సందర్భంగా నాచహల్లి గ్రామ యువకులు వినాయకుడిని బీచుపల్లి వద్ద కృష్ణా నదిలో నిమజ్జనం చేసి వస్తున్న సందర్భంలో పెబ్బేరు మండల రంగాపురం పాత గురుదత్త దాబా వద్ద వేగంగా వస్తున్న డీసీఎం వాహనం ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడ మృతి చెందగా మరో ఎనిమిది మంది గాయపడ్డారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.మరొకరి పరిస్థితి విషమంగా ఉందని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మృతుల కుటుంబాలకు ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పరామర్శలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ ప్రముఖ వైద్యుడు పగిడాల శ్రీనివాస్, పట్టణ మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, ఉమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులతో కలిసి

# టీచర్స్‌డే వేడుకల్లో వరంగల్ ఎంపీ

◆ సమాజంలో ఉపాధ్యాయులపాత్ర గొప్పది ◆ దివ్యాంగుల సేవలోని టీచర్లకు చిరు సత్కారం

◆ వరంగల్ ఎంపీ, డా.కడియం కావ్య








**జనగామ నవభూమి ప్రతినిధి సెప్టెంబర్(05)** హనుమకొండ బాల సముద్రంలోని మల్లికాంబ మనో వికాస కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలోవరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.ముందుగా డా. సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. టీచర్స్ డే సందర్భంగా మానసిక దివ్యాంగ చిన్నారులు ఉపాధ్యాయుల వేషధారణలో అలరించారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్యం ఏం చదువుతున్నారనే విషయాలన ఎంపి అడిగి తెలుసుకున్నారు. వారితో కలసి స్నేహపూర్వకంగా మెలిగిన ఎంపీ డాక్టర్ కావ్య సహజ సాన్నిహిత్యం పిల్లల్లో మరింత ఆనందాన్ని నింపింది.ఈసందర్భంగాఎంపీమాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని అన్నారు. ఉపాధ్యాయులు సమాజంలో అత్యంతగౌరవనీయమైనస్థానాన్ని కలిగిఉంటారని,విద్యార్థిజీవితానికి మార్గదర్శకులుగానిలుస్తారన్నారుఒక ఉపాధ్యాయుడికి లభించే గౌరవం మరెవరికీ దక్కదు అని పేర్కొన్నారు. నేటి విద్యార్థులను రేపటి బావిభారతపౌరులుగాతీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే నన్నారు. ఉపాధ్యాయుల త్యాగం కృషి వల్లే సమాజంలో ప్రతిభా వంతులు వెలుగులోకి వస్తారని ఆన్నారు. మానసిక వికలాంగుల భద్రతకు ఐరిస్ కెమెరా టెక్నాలజీ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని గుర్తుచేశారు.మానసిక వికలాంగుల గుర్తింపు భద్రతకు ఐరిస్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్ అమలుపై మరోసారి కేంద్ర ప్రభుత్వదృష్టికితీసుకెళ్లిఅమలుకు కృషి చేస్తానన్నారు.పండగ ఏదైనా దివ్యంగ చిన్నారులతో కలసి జరుపుకోవడం ఎంతోసంతోషంగా ఉంటుందని ఎంపీ అన్నారు.ఈ సందర్భంగా దివ్యాంగుల సేవలో అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు,సిబ్బందిని ఎంపీ చిరుసత్కారం చేసి.ప్రోత్సహించారు.అదేవిధంగామల్లికాంబ మనోవికాస కేంద్ర అభివృద్ధి కోసం ఎల్లప్పుడూసహకారంఅందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మ, ఫౌండర్ రామ లీల, ఈసీమెంబర్లుసదానందం,కళ్యాణ్, ప్రముఖ ఇన్ ఫ్లుయెన్సర్ లోకేష్, టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డును స్వీకరిస్తున్న కలెక్టర్లు



**జనగామ నవభూమి ప్రతినిధిసెప్టెంబర్(05):**హైదరాబాద్లోని శిల్ప కళావేదికలో ఆదివారం జనగామ జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్తో పాటు జిల్లావిద్యాశాఖ ఇన్చార్జి అధికారి,అధనపు కలెక్టర్,(స్థానికసంస్థలు) పింకేష్ కుమార్లు రాష్ట్రముఖ్యమంత్రిఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులను స్వీకరించారు.ఈసందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ, ఎన్ఏఎస్లో దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్క జనగామజిల్లానే టాప్50లో సంపాదించుకునే దిశా నిర్దేశం సంధర్భంగా ఉపాద్యాయ దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అవార్డులు స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉన్నదని ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నా మని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, జిల్లా విద్యా శాఖ ఇన్చార్జిఅధికారి, అధనపు కలెక్టర్(స్థానికసంస్థలు)పింకేష్ కుమార్లు తెలిపారు.

# గణేష్ శోభయాత్రలో అపశృతి: ట్రాక్టర్‌ను ఢీకొన్న డీసీఎం ఇద్దరు మృతి






**వనపర్తి, సెప్టెంబర్ 05(నవభూమి ప్రతినిధి):** వనపర్తి జిల్లా పెబ్బేర్ మండలం రంగాపూర్ దగ్గర విషాదం చోటుచేసుకుంది. గణేష్ శోభయాత్రలో రంగాపురం గ్రామ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున 01గంట 35 నిమిషాల సమయంలో పాత గురుదత్త దాబా దగ్గర ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.వివరాలకు వెళితే కర్నూలు నుండి హైదరాబాద్ వైపు వెళుతున్న డీసీఎం, బీచుపల్లి నుంచి నాచహల్లి వెళ్తున్న ట్రాక్టర్ ను వెనకనుంచి బలంగా ఢీకొట్టింది నాచహల్లి గ్రామానికి చెందిన 13 మంది యువకులు బీచుపల్లి దగ్గర గణేష్ నిమజ్జనం ముగించుకొని తిరిగి గ్రామానికి ట్రాక్టర్ లో వెళుతున్నారు.ఈ క్రమంలో రంగాపూర్ దాటిన తర్వాత పాత గురుదత్త దాబా దగ్గర వెనకాల నుంచి వస్తున్న డీసీఎం (ఏపీ 391678) నెంబర్ ట్రాక్టర్ ను వెనక నుంచి ఢీ కొట్టింది.డీసీఎం డ్రైవర్ అతివేగంగా వచ్చి ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను వెనకాల నుంచి ఢీకొట్టడం వల్ల ట్రాక్టర్ ఇంజన్ మీద కూర్చున్నటువంటి 5గురి లో ఇద్దరు వ్యక్తులు అక్కడక్కడ మృతి చెందారు.మృతి చెందిన సాయి, (25),శంకర్(28) లు మృతి చెందినట్లు మరో ఇద్దరు యువకులు అబ్దుల్లా, విష్ణు తీవ్ర గాయాలతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ నిమ్స్ తరలించినట్లు. మృతుల్లో గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డీసీఎం డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం.

# వేలం పాటలో లడ్డును గెలుచుకున్న వీఆర్ ఫౌండేషన్ చైర్మన్

## వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి యాకయ్య

**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 05:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణనాథుని నవరాత్రి ఉత్సవాలు శోభాయమానంగా కొనసాగి శనివారం విజయవంతంగా ముగియగా,తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవాల అనంతరం చివరి రోజు ప్రత్యేక పూజలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం లడ్డు వేలం పాట నిర్వహించగా 25 వేల రూపాయలకు మొలుగూరి యాకయ్య దక్కించుకున్నారు.అనంతరం గణనాథుని ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..గణనాథుని ఆశీస్సులతో ప్రాంతానికి శ్రేయస్సు,ప్రజలకు సుఖశాంతులు చేకూరాలని కోరుకుంటున్నానని,నవరాత్రి ఉత్సవాలు సామరస్యంగా, ఆధ్యాత్మికంగా ముగియడం ఆనందకరమని అన్నారు.ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ..వినాయక నవరాత్రి వేడుకలు ప్రజల్లో ఐకమత్యాన్ని పెంపొందించడంలో,యువతలో సాంప్రదాయ విలువలు పెంపొందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు.డప్పులు,భక్తిగీతాలు,సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,నియోజక వర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్,మండల యూత్ అధ్యక్షులు హరీష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomidaily.in
8
హైదరాబాద్
శనివారం
06 । సెప్టెంబర్ । 2025

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల మెప్పుకోసం బిజెపి నాయకుల ఆరాటం



**మహాముత్తారం సెప్టెంబర్ 5 నవభూమి:** బీఆర్ఎస్ పార్టీ నాయకుల మెప్పుకోసం బిజెపి నాయకులు ఆరాటపడుతున్నారని మహాముత్తారం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బౌత్ రాజేందర్ అన్నారు. మీకు మహాముత్తారం మండలాన్ని అభివృద్ధి చేయాలని ఉంటే కేంద్ర మంత్రులతో మాట్లాడి బీసీ హాస్టల్ భవనంకు నిధులు తీసుకొని రావాలని రాజేందర్ అన్నారు. గత పది సంవత్సరాలలో జరగనీ అభివృద్ధిని ప్రశ్నించకుండా చేయడానికి బీఆర్ఎస్ పార్టీ బీజేపీ నాయుకులను వినియోగించుకుంటున్నాదని వారు అన్నారు. చౌకబారు రాజకీయాలు చేస్తూ మండలానికి రూపాయి పనిచేయని నాయకులు కూడా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నిజంగా మీకు అభివృద్ధి మీద చిత్తశుద్ధి ఉంటే మండలానికి రెండు సెంట్రల్ గవర్నమెంట్ స్కూలు తీసుకురావాలని అదేవిధంగా ఒక కేంద్రీయ విద్యాలయం అలాగే జవహర్లాల్ నెహ్రూ విద్యాలయం, నవోదయ విద్యాలయాలను తీసుకురావాలన్నారు. లేకపోతే మహాముత్తారం మండల అభివృద్ధి కోసం మాట్లాడే నైతిక హక్కును మీరు కోల్పోయినట్టేనని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రూబీన్ నాయక్, హట్కర్ రాకేష్, గావిడి నరేష్, మేడిపల్లి సాంబరాజు, తాటిపల్లి రాజబాబు, దుర్గం రమేష్, రామచందర్, గోగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో సొంత ఇంటి కల సకారమైంది



**వనపర్తి, సెప్టెంబర్ 05(నవభూమి ప్రతినిధి):** గత 10 సంవత్సరాల నుంచి సొంత ఇంటి నిర్మాణం కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన, డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించాలని, నాయకులు చుట్టూ అధికారుల చుట్టూ సంవత్సరాల పైబడి తిరిగిన ఫలితం లేదని,నేడు ఇందిరమ్మ రాజ్యంలో తమ సొంత ఇంటి కల నెరవేరిందని ఇందిరమ్మ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.శుక్రవారం పెబ్బేరు మండల పరిధిలోని తోమాలపల్లి గ్రామంలోని ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులైన వెంకటమ్మ, నీలమ్మలతో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాసేపు ముచ్చటించారు. తమ సొంత ఇంటి కల నెరవేర్చినందుకు ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మృతురాలి కుటుంబానికి చేయూత




**భూపాలపల్లి,సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మూల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వారి నిరుపేద పరిస్థితి గురించి ఆ ఊరి లోని పెద్దలు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారికి విషయం తెలియజేయడంతో వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి శుక్రవారం రోజున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి దశ దిన కర్మ రోజు వచ్చే వారందరికీ భోజనానికి సరిపడా రెండు బియ్యం బస్తాలు, అలాగే భోజనం చేయడానికి ప్లేట్లు,వాటర్ గ్లాసులు అందజేశాడు.అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మర్రి కృష్ణమూర్తి, కాసగాని తిరుపతి,భోగి సమ్మయ్య, నడిగొట్టు సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులపై జీఎస్టీ భారాన్ని తగ్గించిన నరేంద్ర మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 05:**జనగామ జిల్లా పాలకుర్తి. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మారం రవికుమార్ ఆధ్వర్యంలో,,పేద మధ్యతరగతి ప్రజలు వాడే వస్తువులపై జిఎస్టి భారాన్ని తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న నరేంద్ర మోడీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ..పేద విద్యార్థులు వాడే పెన్సిల్లు, పెన్నులు, పుస్తకాలు అదేవిధంగా, పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా పేదలు నిర్మించుకుంటున్న ఇండ్లకు వాడుతున్న సిమెంటు, స్టీలు అదేవిధంగా మధ్యతరగతి ప్రజలు వాడే నిత్యవసరాల పైన జీఎస్టి భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పార్లమెంటు లో ఏకగ్రీవంగా తీర్మానిస్తూ చేసేందుకు కృషి చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రజలు రుణపడి ఉంటారని,నరేంద్ర మోడీ పేద మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసు అని, వారు అనుభవించి వచ్చారు.కావున కష్టాలు తీర్చేందుకు ఎల్లప్పుడూ మోదీ ముందు ఉంటారని అన్నారు.నరేంద్ర మోడీకి పాలాభిషేకం మాత్రమే కాదు అని పేద ప్రజల గుండెల్లో వారి గుడి కట్టారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, నాయకులు సూడిద యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహేందర్ రెడ్డిని సన్మానించిన మాజీఉపముఖ్యమంత్రి రాజయ్య



**జనగామ నవభూమి ప్రతినిధి :** పసునూరి మహేందర్ రెడ్డికి ఉపాధ్యాయ దినోత్సవ సంధర్భంగా శుక్రవారం శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర మాజీ ఉపముఖ్య మంత్రి, తాటి కొండ.రాజయ్య శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిశీలకులు జఫర్గడ్ మండల ఇన్చార్జ్, పసునూరి మహేందర్ రెడ్డి స్వతహాగా గణితశాస్త్ర లెక్చరర్తో కాలేజీ ప్రిన్సిపాల్, డైరెక్టర్గా కొనసాగుతున్న%శీ%దుకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక%శీ%గా శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించినట్లు తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి డా.తాటికొండ రాజయ్య తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ జెడ్పి స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, స్టేషన్ఘన్పూర్ నియోజక వర్గయూత్ ప్రధానకార్యదర్శి అనంతపురం. కమలేష్,ధర్మసాగర్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న

# నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 05:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రెడ్డిల ఆదేశానుసారం..జనగామ జిల్లా కొడకండ్ల మండలం మైదం చెరువు తండా గ్రామంలో సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశ్యంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలనే ఉద్దేశ్యంలో భాగంగా,మైదం చెరువు తండా గ్రామంలోనీ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యురాలు ధరావత్ విమల ఉపేందర్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ శుక్రవారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ..రాష్ట్రంలోనీ,ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలకు మోసం చేసింది అని అన్నారు. గత బిఆర్ఎస్ చేతకాని ప్రభుత్వం ఎంతో మంది నీరుపేదలు ఉన్న వారికి ఒక్క ఇల్లును కూడా ఇవ్వలేదు ఏ రోజు కూడా వారిని ఆదుకున్న పాపాన పోలేదు, కానీ మన ప్రియతమ నాయకురాలు యశస్వి రెడ్డి గారు మన పాలకుర్తి నియోజకవర్గంలో ప్రతి మండలంలోని అన్ని గ్రామాలకు అధిక మొత్తం లో ఇండ్లను ఇచ్చి పేద ప్రజలకు న్యాయం చేస్తున్నా రాని ఈ సందర్భంగా అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఇండ్లను మంజూరు చేసిందని ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా మరికొన్ని మంజురు అవుతాయని పేర్కొన్నారు ఇల్లు రాలేదని ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని తెలియజేశారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దు, మండల కాంగ్రెస్ నాయకులు హేమాని, మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి హరిచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, సరియ, గణపతి, భికోజి, దేవా, కీమా, రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేది





**పాలకుర్తి నవభూమి సెప్టెంబర్ 05:** జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం, నవాబ్ పేట రిజర్వాయర్ నుండి నీటి విడుదల కార్యక్రమం శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిలుగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల్ల కిరణ్ కుమార్,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని,రిజర్వాయర్ గేట్లను ప్రారంభించి నీటిని విడుదల చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..ఆనాడు దేవాదుల నిర్మాణం దేవతలకే సాధ్యం కాదని,ఈనాడు దేవాదుల లేకపోతే జనగామ ప్రాంతం ఎడారిగా మారేదని,రైతుల కోసం ఈ ప్రాజెక్టు ఎంత ముఖ్యమో ప్రతి ఒక్కరూ గ్రహించాలని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం పెండింగ్ పనులన్నీ పూర్తి చేసి రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు కట్టుబడి ఉందని,గత ప్రభుత్వం దేవాదులను పట్టించుకోలేదని,తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ పాలసీ అని,అందులో భాగంగానే దేవాదుల ప్రాజెక్టు మిగిలిన పనులకు పెద్దపీట వేస్తున్నామని,దేవాదుల మూడో దశలో ఆరవ ప్యాకేజీ సవరించిన అంచనాలకు క్యాబినెట్ ఆమోదం లభించిందని,రూ.1015 కోట్ల నిధులు మంజూరైనా యన్నారు.ఈ పనులు పూర్తైతే నాలుగు నియోజకవర్గాల్లో 78 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని,నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా మూడు మండలాల్లో 43 వేల ఎకరాలు లాభపడతాయని,దేవరుప్పుల, లింగాల ఘనపూర్, గుండాల మండలాల్లో ఒక్క పంటకే కాకుండా రెండు పంటలకు సాగునీరు అందించగలుగుతుందని,ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు విడుదల అవుతుంది కాబట్టి రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, దేవాదుల చీఫ్ ఇంజనీర్ సుధీర్, ఈఈలు, ఆర్డీవోలు, తహసీల్దార్, ఎంపీడీవోలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవీ క్లబ్ వారోత్సవాలలో జర్నలిస్టులకు సన్మానం



**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 5:–** వాసవి క్లబ్ ఫౌండర్ కేసి గుప్తా జయంతి పురస్కరించుకొని వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా వాసవి క్లబ్ రీజియన్ 2 కపుల్స్ క్లబ్, డైమండ్ క్లబ్, వనితకు వందనం, వాసవాంబ యూత్ మిర్యాలగూడ, జస్టిస్ అడ్వకేట్ క్లబ్ మిర్యాలగూడల ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులకు ఘనంగా సన్మానించారు. ఈ నెల 6న జర్నలిస్ట్ డే సందర్భంగా శుక్రవారం జర్నలిస్ట్ వృత్తిలో ఉత్తమ సేవలను గుర్తించి జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, రంగా శ్రీనివాస్ ఎండి.అస్లాం, బొంగరాల మట్టయ్యలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపీసీలు మిట్టపల్లి విజయభాస్కరరావు, విద్యాసాగర్, డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్, డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, ట్రెజరర్ కొండూరు పరమేశ్వర్, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు, వనిత యూత్ వాసమాంబ ప్రెసిడెంట్ సామ హర్షిణి, వనిత, వందనం ప్రెసిడెంట్ మందాళపు బాలమణీ, వికేఎస్పి ప్రెసిడెంట్ గట్టు రమేష్, బాహుబలి క్లబ్ ట్రెజరర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పల్లెల రాధాకృష్ణ అఖిల పుణ్య దంపతుల అన్న ప్రసాద వితరణ

**పెన్పహాడ్ ప్రతినిధి సెప్టెంబర్ 5(నవభూమి):**గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో పదవ రోజైన శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అన్నారం బ్రిడ్జి డిజి నగర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల లింగయ్య కలమ్మ గర్ల కూతురు అల్లుడు పల్లెల రాధాకృష్ణ అఖిల పుణ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానములో కన్నా అన్నదానం గొప్పదని ఆ భగవంతుడి ఆశీర్వాదాలు మీకు మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని గణేష్ ఉత్సవ కమిటీ సహకారంతో మండపంలోని విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎగ్గడి మురళీ మనోహర్ మాజీ సర్పంచ్ మీసాల లచ్చయ్య నకరికంటి రాంబాబు సుధాకర్ ఉత్సవ కమిటీ సభ్యులు సందీప్ గౌతమ్ పృధ్వి గోపి విజయ్ నవీన్ జీవన్ సిద్దు విగ్నేష్ మగ్నేష్ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ కంటి ఆసుపత్రిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 5:–** మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు బాలాజీ నాయక్, బాలునాయక్, లక్ష్మణ్ నాయక్, వెంకన్న నాయక్, రవి మరో 30 మంది ఉపాధ్యాయులను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ కేఎన్. ప్రసాద్, కూట్ల రాంబాబు, డాక్టర్ జె.రాజు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బిఎం.నాయుడు, సెక్రటరీ కె.రాంబాబు. ముక్కపాటి వెంకటేశ్వరరావు, యానగండ్ల లింగయ్య, కంచర్ల అనంతరెడ్డి, డాక్టర్ కొనతం కృష్ణారెడ్డి, ఉండా రామారావు, గుండా రాంబాబు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# 7న దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదములు అందిస్తాం

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 5:–**రోటరీ క్లబ్ మిర్యాలగూడ, ఏకం యుఎస్ఏ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్, ఖమ్మం( రోటరీ ట్రస్ట్) ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఈనెల 7న ఉదయం 10 గంటలకు ప్రమాదవశాత్తు కాళ్లు కోల్పోయిన వారికి ఉచితంగా కృత్రిమ%ని% పాదములు 110 మందికి ఇవ్వనున్నట్లు రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, ప్రోగ్రామ్ చైర్మన్ రేపాల అంతయ్య, కో ఆర్డినేటర్లు గౌరు దయాకర్, రంగా హరినాథ్ లు తెలిపారు. జులైలో కృత్రిమ పాదముల సైజుల ఎంపిక శిబిరంలో పాల్గొన్న దివ్యాంగులలో 110 మంది సైజులను సేకరించామని, వారందరికీ ఈనెల 7న ఉచితంగా కృత్రిమ పాదములు అందజేయనున్నట్లు వారు తెలిపారు. మిర్యాలగూడ%శ్రీ% పట్టణ పరిసర ప్రాంతాలలోని ఎన్నిక అయిన దివ్యాంగులు తప్పనిసరిగా కృత్రిమ పాదములు అమర్చుకోవాలని వారు తెలిపారు. సెల్ ఫోను ద్వారా వారందరికీ సమాచారం ఇవ్వడం జరిగిందని, దివ్యాంగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు, రైస్ మిల్లర్లు హాజరుకానున్నట్లు తెలిపారు.

# ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం





**కాటారం,సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పెద్దపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పలువురు ఉపాధ్యాయులను గుర్తించి శాలువాతో సత్కరించి,స్వీట్లు పంపిణీ చేశారు.ఎడ్లపల్లి మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయుడు మహేందర్, ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న గౌరోజు సంతోష్ లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్బిఐ పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ మురళి మోహన్,యూనిట్ మేనేజర్ లు గిరీష్,ఆరెల్లి సాగర్,లైఫ్ మిత్ర పెండ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల నిర్వహణను సంతృప్తి వ్యక్తంతో ఫిలిప్పైన్స్ దేశస్థులు



**జనగామ నవభూమి ప్రతినిధి:**పశువులనిర్వహణ తీరును ఫిలిప్పైన్స్ దేశస్థులు స్తంతృప్తిని వ్యక్తం చేశారు.శుక్రవారం లింగాల ఘనపూర్ మండలంలోని నవాబ్ పేట గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల నిర్వహణ తీరును పరిశీలించేందుకు పిలిపెన్స్ దేశానికి చెందిన డాక్టర్ ఫ్రాన్సిస్ డాక్టర్ లోవేల్లు జనగామ జిల్లాఅధికారులతో కలిసిపశువుల సంతను సందర్శించారు. బ్యూరో ఆఫ్ ఎనిమల్ ఇండస్ట్రీ(బిఏఐ) విదేశీ డాక్టర్లు పశువులు సంతను సందర్శించి నిర్వహిస్తున్న లావా దేవీలు పశు వైద్య ప్రజారోగ్య వ్యవస్థలను గురించి జిల్లా అధికారులను అడిగి తెలుసు కున్నారు.అంతేగాక పశువు వ్యాధులనియంత్రణయాజమాన్య పద్ధతులు పశు రవాణాకు సంబంధించిన విధివిధానాలను, అందుకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను తెలుసుకొనిసంతృప్తిని వ్యక్తం చేశారు.ఈపర్యటనలో ఆపేడా ఈజిఎం భారత దేశ పస్మాంస ఎగుమతి దారుల అధ్యక్షులు అఫ్జల్ అజీజ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ రావు, డాక్టర్ దేవేందర్, డాక్టర్ భగవాన్ రెడ్డి, డాక్టర్ సాయి కార్తీక్, అలన పశు వైద్యశాలప్రతినిధులుపాల్గొన్నారు.


# ఘనంగా గణేష్ నిమజ్జనం - గంగమ్మ ఒడికి చేరిన లంబోదరుడు



**కాటారం,సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జన శోభాయాత్రకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.ఇందు కోసం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.ఉదయం పూజల ఆనంతరం డప్పు వాయిద్యాలు,భక్తుల కోలాటాలు ఊరేగింపులు నడుమ సందడిగా గణనాథుడు గంగమ్మ చెంతకు చేరుకున్నాడు.జిల్లాలో శుక్రవారం రోజున వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు.తొలి పూజలందుకునే గణపతి పది రోజుల పాటు తొమ్మిది రాత్రులు భక్తుల చేత పూజలందుకుని కుడుములు,ఇతర నైవేద్యాలను ఆరగించి శుక్రవారం రోజున గంగమ్మ ఒడికి చెంతకు బయలుదేరాడు.భూపాలపల్లి జిల్లాలో ఈసారి గణపతి నవరాత్రులు ఆద్యంతం సందడిగా సాగాయి.విద్యుత్ దీప కాంతులతో నగర వీధులు దేదీప్యమానంగా వెలిగి పోయాయి. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఎక్కువగా విభిన్న గణపతులు కొలువు తీరాయి.మండపాల వద్ద నిత్య పూజలతో పాటు భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. సరస్వతీ,లక్ష్మీ పూజల్లో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.మధ్యాహ్నం,రాత్రి సమయాల్లోనూ మండపాల వద్ద అన్న దానాల కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని మంగళ హారతులతో గణపతిని సాగనంపారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం

**మహాముత్తారం సెప్టెంబర్05 నవభూమి:** మహాముత్తారం మండలంలో ఘనంగా వినాయకుని నిమజ్జనం జరిగింది. గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వినాయకుడిని భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ తమ కుటుంబం మరియు గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకొని వినాయకునికి వీడ్కోలు పలికారు.



# దేశ ప్రధాని మోడీకి పాలాభిషేకం చేసిన చిన్నంబావి మండల బిజెపి నాయకులు

**చిన్నంబావి సెప్టెంబర్ 5 నవభూమి:** చిన్నంబావి మండల కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాలతో అలంకరిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్నమల్లయ్య, కొల్లాపూర్ నియోజకవర్గ కన్వీనర్ మేకల శ్రీనివాసులు యాదవ్, విచ్చేసి చిన్నంబావి మండలంలోని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేయడంతో పండుగ వాతావరణంల కనిపిస్తుందని, జీవిత మరియు ఆరోగ్య బీమా ప్రీమియంపై జిఎస్టి రద్దు చేస్తూ ప్రతి ఒక్కరికి ఆరోగ్య, ఆర్థిక భద్రత అందుబాటులోకి తీసుకొచ్చిందని పాలు, పండ్లు, పాఠశాల సామగ్రి, వ్యవసాయ పరికరాలు, ఎరువులు వంటి అవసరమైన వస్తువులపై 5% నుండి 0% %+గూ %తగ్గించడం నిర్ణయం తీసుకున్నందుకు దేశ ప్రజలందరూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి రుణపడి ఉంటారని ఈ సందర్భంగా అన్నారు. ఇది విద్యార్థులకు, రైతులకు భారీ ఉపశమనాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు, ఉగ్ర నరసింహ, మేకల చెన్నయ్య, గణేష్ రెడ్డి, సంపత్ కుమార్, హిట్లర్ నరసింహ, తగరం మద్దిలేటి, వకీల్ బాలకృష్ణయ్య, మేకల కుర్మయ్య, మరియు కార్యకర్తలు గ్రామ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## క్లాస్‌మేట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కల్వకుర్తి,సెప్టెంబర్ 05,నవభూమిన్యూస్ కల్వకుర్తిప్రతినిధి:-** స్థానిక మండల వనరుల కేంద్రం కల్వకుర్తి లో క్లాస్మేంట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం అయినటువంటి సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగారాధాకృష్ణ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ నాయక్ మాట్లాడుతూ రాధాకృష్ణన్ ఆశయాలు సాధించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో క్లాస్మేట్ జిల్లా కార్యదర్శి లక్ష్మి నరసింహ రావు డివిజన్ అధ్యక్షులు రాజేందర్, నెహ్రూప్రసాద్,నరేష్,వెంకటయ్య,చంద్రశేఖర్, నారాయణరావు, పర్వతాలు,రాజు,వెంకటేశ్వర్‌గౌడ్,పాల్గొన్నారు.

## ప్రపంచ విశ్వ మానవాళికి జ్ఞానాన్ని బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు






**కల్వకుర్తి,సెప్టెంబర్ 5, నవభూమి:-** గురు బ్రహ్మ, గురు విష్ణు గురు దేవో మహేశ్వరహగురు సాక్షాత్ పరబ్రహ్మబితస్మై శ్రీ గురవే నమఃదిక్కుతోచని సమయంలో మార్గదర్శకుడు చీకటి చుట్టేసిన సమయంలో చిరుదీపం లాంటి స్నేహితుడు అడుగులు తడబడుతున్న వేళ చెయ్యి పట్టి నడక, నడవడిక నేర్పించే శిక్షకుడు బడిలో పాటలే కాదు, బతుకు పాఠాలు నేర్పించే నేర్పరి మన్ను లాంటి మనిషితో విద్యా విత్తనాలునాటి తనకృషితో విద్యార్థులను మహా వృక్షంగా పెంచి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దేవాడే ఉపాధ్యాయుడు అజ్ఞానమనే,నశీధిని తనజ్ఞానంతో రూపుమాపి,జీవంలేని రాతిశిలాలను శిల్పాలుగా మలచి విద్యార్థుల భవిష్యత్తుకే బంగారు బాటలేసి,దారిమరలిన జీవితాలను బెత్తంతో సరిచేసి నేటి బాలలను రేపట పౌరులుగా తీర్చిదిద్దుతూ తన శిష్యులు ఎదగాలనే గురుదక్షిణ గా భావించే ఒకే ఒక వ్యక్తి ఉపాధ్యాయుడుప్రపంచంలో ఎన్నివృత్తులు ఉన్న వారందరినీ తయారు చేసే వృత్తే ఉపాధ్యాయ వృత్తిసమాజానికి సరైన గమ్యాన్ని నిర్దేశించడానికి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులందరికి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మాజీరాష్ట్రపతి,భారతరత్న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిసందర్భంగా కలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రజలలో భక్తి ప్రపత్తులకు యువతలో ఐక్యతకు నాంది

**వనపర్తి, సెప్టెంబర్ 05(నవభూమి ప్రతినిధి):** మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం వినాయక చవితి సందర్భంగా భక్తుల ఆహ్వానం మేరకు వనపర్తి పట్టణంలో 11 వ వార్డు రామ్ నగర్ కాలనీ, పెద్ద మందడి మండలం, జగత్ పల్లి గ్రామంలో వినాయకుని దర్శించుకుని విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మన తెలంగాణ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ నేటి యువత, ప్రజలు వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ మంత్రి కోరారు.విజయ గణపతి విఘ్నాలు తొలగించి విజయాలు కలిగించాలని తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు చిట్యాల రాము, నందిమల్ల సుబ్బు, అనుపటి రాము, అలీమ్, తోట శీను, రవి ,శ్రీను , డాక్టర్ శ్రీను, కిషోర్, వెంకటేష్, మల్లా రెడ్డి, వెంకటయ్య, సతీ రెడ్డి, రాకేష్, భాను ప్రకాష్, హరీష్, రాకేష్, శివ, కార్తీక్, జయ ప్రకాష్, ప్రవీన్, భరత్, సాయి, నితిన్, నవీన్, రెహమాన్, నరేందర్, అభి యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## బిసి, ఎస్టీ, ఎస్సీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**మిర్యాలగూడ నవభూమి,సెప్టెంబర్ 5:-** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక బీసీ భవన్ ఎస్సీ, ఎస్టీ,బీసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రిటైర్డు అధ్యాపకులు, ఉపాధ్యాయులను సన్మానించారు. సన్మాన గ్రహీతలు కేవలం విద్యార్దులను తీర్చిదిద్దడమే కాకుండా సామాజిక చైతన్యానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపట్టారని సామాజిక కార్యకర్త డాక్టర్ జె.రాజు, బిసి జెఎసి కన్వీనర్ మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం కన్వీనర్ మాలోతు దశరథనాయక్ లు చెప్పారు.రానున్న రోజుల్లో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. అనంతరం మాజీ డైట్ అధ్యాపకులు సైదులు, ఉపాద్యాయులు చంద్రయ్య, చందు, అంజయ్య, అరుణ, మంగమ్మలను సన్మానించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కోకన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళియాదవ్, గోపినాయక్, సిరసాల శ్రీనివాస్, కొల సైదులు, బాసని గిరి, నాగభూషణం, దుర్గయ్య, సుధాకర్, మహేష్ గౌడ్, ఎల్లయ్య, ఎర్రయ్య, మధుసూదన్, నాగరాజు, యాదగిరి,రాజశేఖర్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మిర్యాలగూడ వనిత డైమండ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 5:-** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పట్టణం రెడ్డి కాలనీ మిర్యాలగూడ డైమండ్ చెస్ అకాడమీలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వృత్తిలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించి ఉపాధ్యాయులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు శ్యామ్ కుమార్, డాక్టర్ రావిలాల ఆంజనేయులు, కోలా శ్రీనివాస్, బంటు జ్యోతి, చాపల శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి,భవాని, నేతల వేణు, సోమేశ్, జై.శోభారాణి, పి శారదా దేవి, ఉప్పల నిర్మల, కే కనకదుర్గ, ఆర్.మీనాక్షి, జయ జానకమ్మ, జే సత్యనారాయణ, విజయలక్ష్మి, సోమేశ్. లయన్స్ లీడర్స్ ఎంజెఎఫ్. శ్రీనివాస్ మాశెట్టి డైమండ్, లయన్ గేట్ కోఆర్డినేటర్ లయన్ సేవిత ఉప్పల, ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ గీత మాశెట్టి, గేట్ కోఆర్డినేటర్ మానస, మధు, సైదులు, మహేష్, లయన్ మిత్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ స్వప్న పసునూరి, కార్యదర్శి మంగతాయి నక్క, కోశాధికారి సుజాత తేలపాటి పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు




**నేరేడుచర్ల సెప్టెంబర్ 05 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి క్లబ్ ప్రధాన కార్యదర్శి లయన్ షేక్ యూసుఫ్ అధ్యక్షత వహించారు.డిస్ట్రిక్ట్ చైర్పర్సన్లు లయన్ బట్టు మధు, లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ %-% ఉపాధ్యాయ వృత్తి అన్నిటిలో గొప్పది. సమాజానికి వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన వ్యక్తులను తీర్చిదిద్దే అవకాశం గురువులకే లభిస్తుంది. తల్లిదండ్రుల తర్వాత గురువుకు సమాజంలో ఉన్నతమైన స్థానం కల్పించబడింది. అలాంటి గురువులను స్మరించుకోవడం గర్వకారణం అన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, పూర్వాధ్యక్షులు రామస్వామి, మూలగుండ్ల వెంకటరెడ్డి, లాయర్ విశ్వనాథం, తక్కెళ్ళ నాగార్జున, పోనుగోడు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు నరసకుమారి, ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ శ్రీలత, ఉపాధ్యాయులు జ్యోతి, అరుణ,స్రవంతి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 8 న జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడి జయప్రదం చేయండి



**నేరేడుచర్ల సెప్టెంబర్ 05 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం 8వ తేదీన వ్యవసాయ కార్మిక సంఘ సమస్యలు పరిష్కారం కోరుతూ జరగనున్న కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో గత శాసనసభ ఎన్నికల సందర్భంగా నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి నాటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఇప్పటికే ఎంతో ఆలస్యం జరిగిందని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఆత్మీయ భరోసా అందిస్తామని ప్రకటన చేసి ఉన్నారని కానీ ఇంతవరకు వారికి ఆత్మీయ భరోసా అందలేదని మునిసిపల్ కేంద్రాల్లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తామని సాక్షాత్తు కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రకటించి ఉన్నారని ఇలా అనేక వాగ్దానాలు పెండింగ్లో ఉన్నాయని ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఉపాధి కూలీలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధి కూలీల కుటుంబాల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా అందించాలని అలాగే ఉపాధి కూలీలకు ఆరోగ్య భరోసా కల్పించాలని సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయలు అందించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేరేడుచర్ల హరివిల్లు క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ డే




**నేరేడుచర్ల సెప్టెంబర్ 05 నవభూమి ప్రతినిధి:**సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం నేరేడుచర్ల ఇంపాక్ట్ హరివిల్లు క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా మనము టీచర్స్ డే ని సెలబ్రేట్ చేసుకుంటాము, క్లబ్బు అధ్యక్షులు,మోటివేషనల్ స్పీకర్, యాంటీ డ్రగ్ సోల్జర్ సరికొప్పుల నాగేశ్వర రావు గారి ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిని తొలగించి జీవితంలో వెలుగులన్నింపేది అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు అడుగులు వేయించేది గురువు అందుకే మన పురాణాల్లో ఆచార్యదేవోభవని గురువుకి గొప్ప స్థానాన్ని ఇచ్చారు ప్రతి వ్యక్తి జీవితంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్లాలంటే దానికి గురువే ఒక మార్గదర్శకం, గురువు చెప్పిన మార్గంలో నడుస్తూ ఎంతోమంది గొప్పస్థాయిలో ఉన్నారు ,అని తెలియచేసారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులని శాలువ తో సన్మానించి, షీల్డ్ బహుకరించి, కేక్ కట్ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్, నారి సెల్ డైరెక్టర్,యాంటీ డ్రగ్ సోల్జర్ వీరవెల్లి శ్రీలత గారు, ఇంపాక్ట్ ట్రైనర్ క్లబ్ ట్రెజరర్ పోలిశెట్టి శ్రీధర్ గారు మరియు ఉపాధ్యాయులు బట్టు మధు గారు, ప్రభాకర్ రెడ్డి గారు, యూసుఫ్ గారు , నర్సకుమారి , జ్యోతి, స్రవంతి, సుజాత, వెంకటరెడ్డి , రామస్వామి గారు మరియు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం: ఘనంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు



**నేరేడుచర్ల సెప్టెంబర్ 05 నవభూమి ప్రతినిధి:**"జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం" భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మహోత్సవాన్ని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాల లువేసి ఘనంగా నివాళు లు అర్పించారు ఉపాధ్యాయవృత్తికి ఘనమైన ఖ్యాతిని ఆర్జించిపెట్టి, అనంతరం రాష్ట్రపతిగా ఉన్నత స్థానాలధిరోహించిన రాధాకృష్ణన్ ఉపాధ్యాయ లోకానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు కార్యక్రమంలో నేరేడుచర్ల ప్రతినిధులు సరికొప్పుల నాగేశ్వరరావు ఇంజమూరి శ్రీకాంత్ వార్డెన్ వెంకటేష్ ఉపాధ్యాయులు తాటికొండ రామమూర్తి చల్లా ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి మండల కేంద్రంలో నిమజ్జనంలో విషాదం ..ఎడమ కాల్వలో తండ్రీకొడుకులు గల్లంతు



**మిర్యాలగూడ నవభూమి సెప్టెంబర్ 5:-** వేములపల్లి మండలంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలువలో స్నానానికి వెళ్లిన తండ్రి కొడుకు శుక్రవారం గల్లంతయ్యారు.అధికారులు నిషేధించిన ప్రదేశంలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వలోకి లదిగిన తండ్రి కొడుకు..నీటి ఉధృతకు ఇద్దరు గల్లంతు.గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టిన అధికారులు. కమాండ్ కంట్రోల్ ద్వారా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అప్రమత్తం చేశారు.గల్లంతయిన వారు ఆగమొత్కూర్ కు చెందిన సాంబయ్య, శివసాయిగా గుర్తించారు.

## ఎర్రవల్లి ఫాంహౌస్‌లో చండీయాగం

**గజ్వేల్-నవభూమి:** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని ఫాంహౌజ్‌లో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ చండీయాగం నిర్వహించినట్లు తెలిసింది. ఈ యాగంలో కేసీఆర్, ఆయన సతీమణి శోభ పాల్గొన్నట్లు సమాచారం. ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడిన కేసీఆర్, ఆరోగ్యం కుదుటపడటంతో చండీయాగం నిర్వహించినట్లు తెలిసింది. కుటుంబంలో నెలకొన్న అశాంతి నేపథ్యంలో పలువురి సూచన మేరకు కేసీఆర్ యాగాన్ని జరిపినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేశ్‌రెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నట్లు తెలిసింది.

## రేపు సంపూర్ణ చంద్రగ్రహణం



**హైదరాబాద్-నవభూమి:** ఈనెల 7వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడనుంది. 2022 తర్వాత భారత్ నుంచి అత్యంత ఎక్కువ సేపు కనిపించే సంపూర్ణ చంద్రగ్రహణంగా ఇది నిలవనుందని ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపారు. అలాగే 2018 జూలై 27 తర్వాత భారత్‌లోని అన్ని ప్రాంతాల నుంచి సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని వీక్షించడం ఇదే మొదటిసారి కానుందని పుణెలోని నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రోఫిజిక్స్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న దివ్యా ఒబెరాయ్ చెప్పారు. మళ్లీ ఇలాంటిది చూడాలంటే 2028 డిసెంబరు 31 వరకూ వేచి చూడాలన్నారు. ఈ నెల 7,8 తేదీల (ఆది, సోమవారం) మధ్య ఈ సంపూర్ణ చంద్రగ్రహణం సంభవిస్తుందని వెల్లడించారు. ఆదివారంరాత్రి 8:58గంటలకు చంద్రగ్రహణం ప్రారంభమవుతుంది. 8వ తేదీ తెల్లవారుజామున 2:25 గంటలకు చంద్ర గ్రహణం ముగుస్తుంది.

## మార్చాలలో ఘనంగా 'మిలద్ ఉన్ నబీ' వేడుకలు



**కల్వకుర్తి,సెప్టెంబర్05,నవభూమిన్యూస్:-**మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ పర్వదినాన్ని శుక్రవారం కల్వకుర్తి మండలం మార్చాల గ్రామ ముస్లీంలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.మస్జిద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించడంతో పాటు శాంతి యాత్రలు చేపట్టారు. చిన్నాపెద్దా అనే తేడాలేకుండా సాంప్రదాయ వస్త్రధారణతో శాంతియాత్రల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత బోధకుడు మొహమ్మద్ అక్రమొద్దీన్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని గుర్తు చేశారు. వారి మార్గంలో పయనిస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూచించారు. మహమ్మద్ ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్థకం చేయాలని కోరారు.మజీద్‌లలో చిన్నారులు, పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ మహ్మద్ ప్రవక్తను స్మరించుకున్నారు.సర్వమతాల సారాంశం ఒక్కటేనని, సమాజంలో హిందూ ముస్లిం భాయ్ భాయ్‌గా జీవనం కొనసాగిస్తూ గంగా జమునా తెహజీబ్‌ను కాపాడుకొంటూ, మతసామరస్యంతో ముందుకు సాగాలన్నారు.అనంతరం ముస్లిం మైనారిటీ యువకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ యువకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ గోవింద్ సుధాకర్ ఘనకుసన్మానం

**కల్వకుర్తి,సెప్టెంబర్05,నవభూమిన్యూస్:-**కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీలో నివసిస్తున్న ప్రసిద్ధ కామర్స్ లెక్చరర్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ గోవిందు సుధాకర్ ని వారి శిష్యులైన ప్రిన్సిపాల్ సదానందం గౌడ్,ప్రిన్సిపాల్ సత్యం కలిసి వారి స్వగృహంలో శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా సుధాకర్ సార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పరమ పవిత్రమైనది, ఏ స్వార్థం లేకుండా ఏమీ ఆశించకుండా తనను మించిన వారు తన శిష్యులు కావాలనీ మనసారా దీవించే విశాల హృదయం గురువులది అన్నారు. చరిత్రలో బృహస్పతి విశ్వామిత్రుడు,గౌతమబుద్ధుడు,పరషురాముడు,ద్రోణాచార్యులు రామకృష్ణ పరమాంస,మహాత్మా జ్యోతిరావు పూలే ప్రసిద్ధి చెందిన గురువులుగా కీర్తి కెక్కారని సుధాకర్‌అన్నారు.అనంతరం సదానందం గౌడు మాట్లాడుతూ ప్రతి శిష్యుడు గురువు బోధనలతో జ్ఞానాన్ని సంపాదించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గురువును స్మరించుకోవడం, సన్మానించడం మన ధర్మం అన్నారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యం,వంశీ కృష్ణ శర్మ, నిరంజన్ పాల్గొన్నారు.

## వినాయక మండపాన్ని సందర్శించిన ఎస్సై



**జన్నారం, నవభూమి :-**మంచిర్యాల జిల్లా జన్నారం మండలకేంద్రం లో విశ్వబ్రాహ్మణ స్వర్ణ కార సంఘం వినాయక మండపాన్ని ఎస్ ఐ అనూష శుక్రవారం సందర్శించి దర్శనం చేసుకున్నారు కార్యక్రమాలను తెలుసుకొని స్వర్ణ కార సంఘమ్ అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, ఉప్పుల శ్రీను,రమేష్, విజయ్, భాస్కర్,జలపతి,అజయ్ ,పూర్ణచారి,సతీష్, శోభన్, నర్సయ్య,రాము పాల్గొన్నరు.

## వాసవి క్లబ్ వారోత్సవాలలో జర్నలిస్టులకు సన్మానం

**మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 5:-** వాసవి క్లబ్ ఫౌండర్ కేసి గుప్తా జయంతి పురస్కరించుకొని వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా వాసవి క్లబ్ రీజియన్ 2 కపుల్స్ క్లబ్, డైమండ్ క్లబ్, వనితకు వందనం, వాసవాంబ యూత్ మిర్యాలగూడ, జస్టిస్ అడ్వకేట్ క్లబ్ మిర్యాలగూడల ఆధ్వర్యంలో శుక్రవారం జర్నలిస్టులకు ఘనంగా సన్మానించారు. ఈ నెల 6న జర్నలిస్ట్ డే సందర్భంగా శుక్రవారం జర్నలిస్ట్ వృత్తిలో ఉత్తమ సేవలను గుర్తించి జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, రంగా శ్రీనివాస్ ఎండి.అస్లాం, బొంగరాల మట్టయ్యలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఐపీసీలు మిట్టపల్లి విజయభాస్కరరావు, విద్యాసాగర్, డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్, డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, ట్రెజరర్ కొండూరు పరమేశ్వర్, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు, వనిత యూత్ వాసమాంబ ప్రెసిడెంట్ సామ హర్షిణి, వనిత, వందనం ప్రెసిడెంట్ మందాళపు బాలమణీ, వికేఎస్పి ప్రెసిడెంట్ గట్టు రమేష్, బాహుబలి క్లబ్ ట్రెజరర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేయింట్ మదర్ థెరిసా సేవా అవార్డులు ప్రధానోత్సవం

**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 5 ( నవభూమి):**సూర్యాపేట శుక్రవారం శాంతినగర్, సూర్యాపేట నందు భారత రత్న సేయింట్ మదర్ థెరిసా రాష్ట్ర అవార్డు ను వివిధ రంగాలలో ప్రముఖులకు సేవా అవార్డులను బేతెస్థ ఆధారము (ట్రస్ట్) ద్వారా చైర్మన్ దుర్గం కరుణ శ్రీ,ట్రస్ట్ కోశాధికారి దుర్గం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మీసాల సైదులు శాలువా, మెమంటో, సర్టిఫికెట్ లను 60 మంది కీ బహుకరించారు ఈ సందర్భంగా దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ అవార్డ్స్ పొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా బిషప్ సి. హెచ్. సల్మాన్ రాజు, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు,రెవ. డా. పి. జాన్ మార్క్,పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, రెవ. జలగం జేమ్స్,చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు